# హాస్యానందం


తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

23వ నవ్వుల వసంతం

సంపూర్ణ హాస్య మాసపత్రిక డిశంబర్-2025 ₹25









**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001. fone: 9676444548

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

**డిశంబర్-2025**
23వ సంవత్సరం
258 వ సంచిక

ముఖచిత్రం: జైదీప్ జన్మదిన శుభాకాంక్షలు

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**
web: **www. hasyanandam.com**

*Full Pillar* : Bnim

*Cartoon Feature Editor*: Bachi

*Creative Team*

Dr. K.Ramakrishna, Jaydev, Sarasi, Kandlakunta SarathChandra Vadlamannati Gangadhar, Krishna GopalKrishna, Gandhi, Nagisetty, Venkat, Bomman, Dayakar, Sangram,

*D.T.P:* P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:* Surya

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga, **Risingsun News Agency**
Shop# 5-4-25/b-8, Farman wadi, Abids,
Agarwala Sweets lane, Hyderabad -500001.
Mobile# 9666680857, 6301072906.

*Publisher& Editor-*
*Ramu.P*

| సంవత్సర చందా- రూ.300/- | 2 సంవత్సరాల చందా- రూ.600/- |
|---|---|

(పోస్టల్ చార్జీలు ఉచితం)

**జీవిత చందా- రూ.5000/-లు**

Gpay *or* Ppay # **9849630637**

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Akshagna Vidya Venkat
Dr.V.V.Rama Kumar

*Prize Sponsers*
K.V.V.Satyanarayana
Akshagna Publications
*Cartonist* JSR
K.Sundaresayya & Satyavathi
Md.Raj Mohammed
Nimmi Madhubala
Dr.Rama Kumar
Jaydass
Padmadas
P. Srikanth Sarma





*Smile In Every Page... Satisfaction in Every Smile*

# ఎక్కడెక్కడ ఏమున్నాయి?...


**కథలు**

| | | |
|---|---|---|
| తిక్కపనులు! | -దినవహి సత్యవతి | -24 |
| లోయర్ బెర్త్ | -పి. వి. రామశర్మ | -30 |
| రోగం నాకు-వైద్యం నీకు | - పద్మ పైడిమర్రి | -33 |
| మందుకి విరుగుడు | -పి.ఎల్.ఎన్. మంగారత్నం | -34 |
| పాతకాలం మొగుడు..! | -యర్రాబత్తిన మునీంద్ర(చైత్రశ్రీ) | -44 |
| నైటీలు- డైటీలు | -రచన లక్ష్మి మదన్ | -48 |

**శీర్షికలు**

| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -8 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -20 |
| స్మైల్‌స్టార్స్ | -శాయికృష్ణ | -26 |
| వాక్చిత్రం | -సుధామ | -28 |
| ఇండియన్ ఇంక్ | -వై.ఎస్. నంజుండ స్వామి | -40 |
| వెనక్కి వెళ్ళే కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -42 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |

**సీరియల్స్**

| | | |
|---|---|---|
| కొంగుచాటు కృష్ణుడు | -యండమూరి వీరేంద్రనాథ్, యర్రంశెట్టి శాయి | -14 |
| సినిమా తీద్దామా? | -గొలుసు సీరియల్ | -36 |

**ప్రత్యేకం**

| | | |
|---|---|---|
| కార్టూన్ల బాపు | -బ్నిం | -10 |
| తాతా-మనవడు కార్టూన్ల పోటీ ఫలితాలు | | -12 |




**కార్టూన్ శీర్షికలు**


| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -16 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -17 |
| పంచ్ ఫ్రేమ్ | -కృష్ణ | -18 |
| హే భగవాన్ | -భగవాన్ | -21 |
| రిటైర్డ్‌లైఫ్ | -బొమ్మన్ | -39 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -46 |












**ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు**

- జయదేవ్
- సరసి
- గాంధి
- బాచి
- రామ్‌శేషు
- డేవిడ్
- శేషి
- దొరశ్రీ
- శర్మ
- సునీల్
- గాంధి
- మోహన్‌కుమార్
- ఓంకార్
- బలరాం
- సాయికృష్ణ
- ప్రసాద్‌కాజ
- వినోద్
- శేఖర్
- పద్మ
- భాను
- ఎమ్.రాము
- బీవీఎస్
- కృష్ణ
- శ్రీ
- భగవాన్
- కాశ్యప్
- బొమ్మన్
- చక్రవర్తి
- తోపల్లి ఆనంద్
- శర్మ
- శిరి
- భాను
- పి.పి.నాయుడు
- ప్రసిద్ధ
- ఆదినారాయణ
- అర్జున్
- వి.రామకృష్ణ
- నాథ్
- టి.భాస్కర్
- సుభాని
- నాగిశెట్టి
- శ్రీధర్
- దాన
- రామ్‌ప్రసాద్
- అప్పాజి కృష్ణ
- నూతి

**గమనిక:**

ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది అభిమతం కాదు. ఇందులో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.


# హాయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు...**
**సన్నిహితులకు హాస్యాభివందనాలు!**

**మ**నం దేని వెంటపడి... దేన్ని కోల్పోతున్నామో కచ్చితంగా తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఒకటి కావాలనుకున్నప్పుడు మరోటి వదులుకోక తప్పదు. ఈ విషయము విశ్లేషించుకుంటే అసలు విషయం బోధ పడుతుంది... ప్రశాంతత చేకూరుతుంది. మనకి ఆరోగ్యం కావాలనుకున్నప్పుడు కొన్ని నియమాలు పాటించాలి. ముఖ్యంగా ఆహారం విషయంలో కొన్నింటిని కచ్చితంగా మానేయవలసినదే. అంటే షుగర్‌వ్యాధి అదుపు చేయాలనుకుంటే తీపి పదార్థాలకి దూరంగా ఉండటం లాంటిది. డబ్బు కోసం పరుగెడితే జీవితంలో చాలా వాటికి దూరమయిపోతాం. ముఖ్యంగా కుటుంబ బంధాలు బలహీన పడతాయి. ఇంటికి దూరంగా ఉంటూ... 'మీ కోసమే' కదా నేనిలా' అనటం ఎంతవరకు సబబు?! చిన్నపిల్లల్ని 'నిర్లక్ష్యం' చేసి ఉద్యోగ బాధ్యతలే కర్తవ్యం అనుకుని పిల్లలు చేసే ఆ పసితనపు చేష్టల వలన పొందే ఆనందాలు కోల్పోయే మనం మళ్ళీ ఆ ఆనందాల్ని ఆస్వాదించలేము. మనం మన 'టార్గెట్' చేరే సరికి మన పిల్లలు 'ఆ' పరుగు పందెంలో చేరిపోయుంటారు. ఇప్పుడు మూడేళ్ళకే పిల్లలని 'హాస్టల్'లో చేర్చటం వలన, వాళ్ళకి ముప్ఫై యేళ్ళు వచ్చేసరికి మనల్ని 'వృద్ధాశ్రమం'లో చేర్చటం దీనికి నిదర్శనం!

మళ్ళీ మనకు రాని ఈ గతాన్ని... వర్తమానంలోనే సరిచేసుకుంటూ అన్నింటినీ సమతుల్యం చేసుకుంటే భవిష్యత్తులో చాలా కోల్పోయామే అనే బాధ మిగలదు! ఇష్టాఇష్టాలు, అదృష్టాలు మనం ఎంచుకునే భావాలే! ప్రతిరోజూ కొత్తగా కనిపించే సూర్యోదయం సముద్రపు ఒడ్డున చూడలేక పోతున్నామే అనే బాధ కంటే మన డాబామీదకు వెళ్ళి ఆ అందాన్ని ఆస్వాదించ వచ్చు! (ఇది దానికి ప్రత్యామ్నాయం కాదు గానీ) ఇలానే సరిపెట్టుకుంటున్నాం అనే భావనలోంచి బయటపడి ఉన్నదాన్ని అనుభవిస్తూ... అన్నింటిని సమన్వయం చేసుకుంటే... ఆత్మీయులు మన తోటే!...ఆనందం మన వెంటే!

అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...





# గుళ్ళపల్లి అరుణకుమారి
## స్మారక కార్టూన్ పోటీ-2026

హాస్యానందం సౌజన్యంతో

ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ దాస్ గారి శ్రీమతి గుళ్ళపల్లి అరుణ కుమారిగారి స్మారకార్థం
వారి కుమార్తెలు శ్రీమతి స్పందన, శ్రీమతి సునీలలు ఈ కార్టూన్ పోటీ నిర్వహిస్తున్నారు.

| మొదటి బహుమతి | రెండవ బహుమతి | మూడవ బహుమతి | 5 ప్రత్యేక బహుమతులు |
|---|---|---|---|
| రూ. 3,500/- | రూ. 2,500/- | రూ. 1,500/- | రూ. 500/- ఒక్కొక్కటి |

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను- gcpadmadas@gmail.com

బహుమతి ప్రదానోత్సవ సభ 2026, జనవరి 26న విజయవాడలో నిర్వహించబడుతుంది.
పోటీ ఫలితాలు, వేదిక వివరాలు జనవరి హాస్యానందంలో ప్రకటిస్తాం!

కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ : 20-12-2025

మరిన్ని వివరాలకు: బాచి - 9848992433, పద్మదాస్ -8985226622




✦ **శ్రీలేఖ పి.ఎస్., సికింద్రాబాద్**

'హాస్యానందం' లో ఈసారి కొత్త రకాల జోకులు కనువిందు చేసాయి. 'ట్రంప్ తారీఫ్' పై జోకులు ఈ సంచికలో హైలైట్. నవ్వుల జల్లు కురిపించాయి. "థంబ్ నెయిల్ కాన్సెప్ట్ కథలు అద్భుతము. కొన్ని థంబ్‌నెయిల్స్ ఉపయోగ పడతాయీ ఆరోగ్యానికి. అన్నీ నమ్మరాదు అని చెప్పకనే చెప్పాయి. ఈసారి 'నవ్వులాట' 'కుడి-యెడ మైతే' అన్నట్టు ఉంది. ప్రోత్సాహక బహుమతులు పొందిన అన్నీ కార్టూన్లు చాలా బాగా నచ్చాయి. అద్భుతంగా ఉంది. కార్టూనిస్టులు 'శ్రీ నాగనాథ్' మరియు 'బివిఎస్' గురించి పెక్కు మంచి విషయాలు తెలుసుకున్నాం. వారి కార్టూన్లలో కొత్తదనం ఉట్టి పడినది. 'నవ్వే మందు' (ప్రసిద్ధ) సూపర్.

✦ **పి.వి. పద్మావతి మధు నివ్రితి, హైదరాబాద్**

'హాయ్ సానందంగా' లో రాము గారుచక్కగా చెప్పారు. పిల్లలకు ఆనందము నేర్పండి అని. అప్పుడు సంస్కారం-విజయం అవే వరిస్తాయి (వారిని). ఇంట్లోనే కాదు, విద్యా కేంద్రంలో మరియు కార్యాలయాల్లో (చిన్న - పెద్దలకు) శిక్షణ ఇవ్వాలి తరచు. (విద్య- సిలబస్ కుదించి) విలువైన జీవితం మరియు యెలా 'మాంచి' నడవడిక - ఆరోగ్యకరమైన జీవనశైలితో బ్రతకాలి అని నేర్పించాలి. ఒక్క పేజీకి కథలు కుదించి, కార్టూన్లు యెక్కువగా ఇవ్వగలరు అని మా సూచన -విన్నపం. 'కళారత్న హాస్య బ్రహ్మ' శంకర నారాయణ గారు చక్కగా వ్రాసారు (హాస్యం సరస్వతీ స్వరూపంలో). 'అపహాస్యం, వ్యంగ్యము క్రూర జోకులు' ... ఉండకూడదు. 'తెలుగు - భారతీయ- సినిమాల్లో' అని... ధన్యవాదాలు!



✦ **ఆర్. ఈశ్వర రావు, తుని**

'హాస్యానందం' నవంబర్ సంచికలో కథల్లో, కార్టూన్లలో... థంబ్ నెయిల్ ల గురించి ఎండగట్టిన విధానం బాగుంది. పైత్యం ఎంతలా పెరిగిపోయిందో ఇవి చదివితే చాలా స్పష్టంగా అర్థమయింది. ఈ కథలకు బొమ్మలు అదనపు ఆకర్షణగా నిలిచింది. పత్రిక నిర్వహణలో మీరు తీసుకుంటున్న శ్రద్ధకి అభినందనలు.

✦ **ఎస్.గిరిజారాణి, హైదరాబాద్**

నవంబర్ హాస్యానందం పత్రిక చాలా బాగుంది. ఈ సంచికలో ప్రచురించిన కథలు, కార్టూన్లు నవ్విస్తూనే ఆలోచింజేసాయి. యూట్యూబ్‌లో 'థంబ్‌నెయిల్'లు పైత్యాలకి పరాకాష్టగా ఎలా వర్ధిల్లుతున్నాయో చూస్తూనే ఉన్నాం! వాటి లోగుట్టు విప్పిన కథ రచయితలకు, కార్టూనిస్టులకు అభినందనలు... హాస్యానందానికి ధన్యవాదాలు.

# ఉగాది పోటీలు

## మినీ హాస్య కథల పోటీ 10 కథలు

**ఒకోదానికి 1000 రూపాయలు చొప్పున బహుమతి**

## 10 కార్టూన్లు ఇంటే కార్టూన్ల పోటీ

**పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక ఉగాది కొసమెరుపు మినీ హాస్య కథల పోటీ**



'జ్యోతిష విశారద' **శ్రీ పాలపర్తి శ్రీకాంత్ శర్మ** వారి తల్లిదండ్రుల స్మారకార్థం ఈ మినీ హాస్య కథల పోటీ నిర్వహిస్తున్నారు.

ఓపెన్ సీక్రెట్...

కథలు ఎంత చిన్నవైతే అంత ప్రాముఖ్యం.

(అచ్చులో పేజీ దాటకూడదు)

కొసమెరుపు అదిరిపోవాలి!

ఇవే నిబంధనలు... ఇవి కచ్చితంగా పాటించారంటే...

బహుమతి మీకే!

**పరాభవ నామ ఉగాది సందర్భంగా నిర్వహిస్తున్న కార్టూన్ల పోటీ**

అంశం:

## సిగ్గులేకపోతే...?!

(మీరు అనుకున్నది కాదు)

ఈ మధ్య కాలంలో
మేధావులు అనుకునే వాళ్ళే
మాట్లాడే మాటలే ఈ పోటీకి స్ఫూర్తి!

నవ్విస్తూనే, ఆలోచింపజేసే కార్టూన్లకు మొదటి ప్రాముఖ్యం! అసభ్యత లేకుండా ఇంటిల్లిపాదీ ఆనందించే విధంగా కార్టూన్లు వేసి పంపండి!

కథలు,కార్టూన్లు... ఈ మెయిల్‌కి పంపవలెను-hasyanandampoteelu@gmail.com

కథలు, కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ **ఫిబ్రవరి-1, 2026**

**బహుమతి ప్రదానోత్సవ వివరాలు హాస్యానందం మార్చి సంచికలో ప్రచురించబడతాయి.**


# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

**4500 రూపాయల బహుమతులు**

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **ప్రతి నెలా** హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు **ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**



'కార్టూన్ మిత్ర'
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.











**శ్రీమతి నమ్మి మధుబాల**
**(బాపు రమణల లోగిలి-ఫేస్బుక్ గ్రూప్)**
కార్టూన్ కళ పై ఆరాధనతో... ఈ మూడు ప్రోత్సాహక బహుమతిగా **1000 రూపాయలు ఇస్తున్నారు.**


- మొదటి బహుమతి- **రూ.500/-లు**
- రెండవ బహుమతి- **రూ.300/-లు**
- మూడవ బహుమతి- **రూ.200/-లు**




**అక్షజ్ఞ పబ్లికేషన్స్ వారు**
**ఒకో కార్టూన్‌కి రూ.500/-లు**
**చొప్పున ఈ రెండు కార్టూన్లకు**
**1000 రూపాయలు**
బహుమతి ఇస్తున్నారు.


AKSHAGNA PUBLICATIONS





**శ్రీ కుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.







కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.




కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.






**ప్రతి నెలా బహుమతులే!**

ప్రతి నెలా హాస్యానందంకు
వచ్చే కార్టూన్లలోంచి
**8 మంచి కార్టూన్లకు బహుమతులు**
ఇస్తున్నారు కార్టూన్ ఇష్టులు!

బాపుగారి పుట్టినరోజు సందర్భంగా...

# కార్టూన్ల బాపు



**బా**పుగారి కార్టూన్స్ (1950ల నుంచి 2014) ఆయన చిత్రశైలిని బట్టి మారుతూ వచ్చాయి.

'ఇండియన్ ఇంక్' ముంచిన కలం పాళీలతో వేసిన బొమ్మలు. బ్రష్‌లోకి మారినప్పుడు – ఆ తర్వాత ట్రాన్స్‌పరెన్స్ కలర్ పెయింటింగ్ దాకా...ఎన్నో వైవిధ్యాలు ఆయన కళా ప్రయాణంలో కనిపిస్తాయి.

ఈ విన్యాసంలో ఏడెనిమిది రకాల శైలీబేధాలు ఖచ్చితంగా గుర్తించవచ్చు.

ఒక స్టైలు నించి మరో స్టైల్‌కి మారాక ఆయన వేసిన కార్టూన్నే మళ్ళీ మళ్ళీ వేసిన సందర్భాలు అనేకం.

ఆయన కొంతమంది భారతీయ విదేశీ చిత్రకారుల స్టైల్స్‌ని సైతం ఇష్టపడి... బాగా అధ్యయనం చేసి వాళ్ళ స్ట్రోక్స్‌ని అనుసరిస్తూ... మన అమ్మళ్ళనీ – పిల్లల్నీ–తాతల్నీ– 'మాస్టర్ చార్ట్స్' గీసారు. 'ధ్వన్యనుకరణ'లాగే ఇది 'లైన్య'నుకరణ అన్నమాట! ఇది...ఆయనలో సాధనాశ్రద్ధని, అబ్జర్వేషన్ ఆసక్తినీ తెలియజేస్తుంది.


బాపుగారు మొదట్లో చాలా ఎక్కువ గీతల్తో వేసినా... రాన్రానూ చాలా తక్కువ లైన్లకి పరిమాణం చెందారు.


ఆయన బొమ్మల్లో లైఫ్‌స్కెచింగ్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. అలాగే వివిధ కోణాల చిత్రణ...(టాప్‌ఏంగిల్, లో ఏంగిల్, లేండ్‌స్కేప్ లాంగ్‌షాట్స్ ఇలాంటి దృశ్యాలు) ఆయన కార్టూన్ బొమ్మల్లో కనిపిస్తాయి.

కొన్ని బొమ్మలు చాలా సమయాన్ని వెచ్చించి, సూక్ష్మాంశాలు కూడా శ్రద్ధగా వేస్తారు– వీధులూ–పెరడులూ– భవనాల లోపలిభాగాలు, పెళ్ళిళ్ళూ– సమూహాలూ అత్యద్భుతంగా డిటెయిల్డ్‌గా ఉంటాయి. కొన్ని అవసరానికి మించి ఒక్క స్ట్రోక్ కూడా కనిపించదు.

బాపుగారి కార్టూన్ సబ్జెక్ట్‌లు అన్నీ 'సంసార స్పృహ'తోనే ఉంటాయి... భార్యాభర్తల దెప్పుళ్ళూ–అణిగిమణిగి ఉండటాలు–మాటలో...అప్పడాల కర్రలో విసురు కోవడాలు–మిత్రుల మధ్య వెటకారాలు 'అతి' మీద సెటైర్లు– ఎన్నో రీతుల్లో... తీరుల్లో ఉంటాయి. కాప్షన్‌లెస్ కార్టూన్స్ తక్కువే వేసినా రెండు కాప్షన్ల కార్టూన్స్ అంత కన్నా తక్కువ వేసారు.

వారి కార్టూన్లలో వెటకారం – చమత్కారం పుష్కలంగా ఉండి...పూర్తి



తెలుగుతనంతో 'ఇది బాపుగారి కార్టూన్నే..' అనే ముద్రతో ఉంటాయి... ఏదైనా విదేశీ కార్టూన్ చూసి అనువదించాలనుకుంటే... అది ఆయన చేతుల్లో పూర్తిగా తెలుగుతనంతో పునఃప్రత్యక్ష మవుతుంది.

బాపుగారిలో మరొక గొప్ప గుణం... ఆయన మంచి కార్టూన్ ఎవరు వేసినా వెంటనే వారిని మెచ్చుకుని ఉత్తరం రాసి అభినందించడం –'మీ వీరాభిమానిని...మీరు నాకు మరో గురువు' అని మనస్ఫూర్తిగా మెచ్చుకోవటం.

ఆయన ఎన్నో పుస్తకాలు చదివేస్తూ వారిలోని రచనా చమత్కృతికి ముచ్చటపడి ఆ సెన్సాఫ్ హ్యూమర్‌ని ఆరాధించేవారు...

ఆయన సన్నిహితులతో మాట్లాడుతున్నప్పుడు పుట్టిన నవ్వులు ఎన్నో కార్టూన్స్‌గా మారుతూ వచ్చేవి...

హాయిగా నవ్వుకోవడం– నవ్వుకునేవాళ్ళతోనే స్నేహం చేయడం...నవ్వుని పంచడం వల్లే...బాపుగారు ఎందరికో మార్గదర్శకులు అయ్యారు. ఎందరో ఏకలవ్యులకి ద్రోణాచార్యులయ్యారు. ఇవ్వాల్టికీ ఎందరో తెలుగు కార్టూనిస్టులు బాపుగారు మా తొలి స్ఫూర్తికారకుడు అంటూంటారు...

అది చాలదూ....బాపుగారి మంచితనానికి!

–భీం



## బాపు కార్టూన్ చిత్రకళా ప్రదర్శన




అక్షజ్ఞ పబ్లికేషన్స్, హాస్యానందం, స్టాన్లీ ఇంజనీరింగ్ కాలేజ్ సంయుక్త నిర్వహణలో స్టాన్లీ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో నవంబర్, 8,9 తేదీల్లో రెండు రోజుల 'బాపు కార్టూన్ చిత్రకళా ప్రదర్శన" జరిగింది. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు శ్రీ మామిడి హరికృష్ణ ప్రారంభించిన ఈ కార్టూన్ ఎగ్జిబిషన్లో ప్రముఖ నటుడు గుండు సుదర్శనం, డక్కన్ క్రానికల్ కార్టూనిస్టు సుభాని, ప్రముఖ చిత్రకారుడు జర్నలిస్టు తల్లావజ్ఝుల శివాజీ, దైవజ్ఞ శర్మ, ప్రభృతులు బాపు చిత్రకళ వైవిధ్యాన్ని గురించి ప్రసంగించారు.


అక్షజ్ఞ పబ్లికేషన్స్ స్థాపకురాలు శ్రీమతి విద్యా భార్గవి సభికులకు స్వాగతం పలకగా హాస్యానందం రాముగారు అతిధుల్ని సత్కరించారు

రెండు రోజుల్లోనూ దాదాపు వెయ్యి మంది కళాభిమానులు బాపు గారి బొమ్మలు చూసి ముగ్దులయ్యారు. ఇందులో స్వాతిలో ప్రచురించబడ్డ బాపు గారి కార్టూన్లతో పాటు డైరెక్టర్ వంశీ, రచన శాయి, ఇచ్చిన కొన్ని కలర్ బొమ్మలు కూడా ప్రదర్శించారు.

తొమ్మిదో తారీఖు సాయంత్రం జరిగిన ముగింపు సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ వి.వి.లక్ష్మీనారాయణ, శ్రీమతి అనంతలక్ష్మి, శ్రీ రాజీవ్ కనకాల, శ్రీమతిఏ.ఎస్.లక్ష్మి, కార్టూనిస్టు శ్రీసరసి, బాపు బొమ్మలలో అద్భుతాలని విశ్లేషించారు.

తెలుగు నేల యావత్ ప్రపంచానికి అందించిన ఒక అద్భుతం బాపు బొమ్మ అని వక్తలు కొనియాడారు.






## కార్టూన్ పోటీ ఫలితాలు


**కా**బోయే కార్టూనిస్టయిన మా మనవడి మొదటి పుట్టిన్రోజు గుర్తుగా ఈ తాతా మనవళ్ల తుంటరి చేష్టలకు మీ కొంటె కార్టూన్లు కావాలని కోరితే కార్టూనిస్ట్ మహామహులంతా స్పందించి, మెయిల్లో ముందుగానే ఆత్మీయ ఆశీర్వాదాలు అందజేసి, జన్మదినానికల్లా చిరంజీవి 'జైదీప్ గుర్రపు' స్వారీతో కార్టూన్ల జైత్రయాత్ర చేసేలా మలచి, అలవికాని 'హస్యానందం' ఇ(తె)చ్చిన మీకు మా 'జయ' జయ ధ్వానాలు చే(ఇ)స్తున్నాం.

ఛాయిస్ తక్కువుండే సాదా అంశమైనా కొత్తగా, చాలా ఎక్కువగా పంపారు. ప్రైజ్ సెలక్షన్ ఎంత కష్టమో నాకిప్పుడే తెలియడం వల్ల రాముగారికే 'సెలెక్షన్ షి(క)ప్పా' అప్పగించేశాను. మీకు డబుల్ థాంక్స్ రాముగారు.


ఇక బహుమతి రానివారెవరూ బాధపడనక్కర్లేదు. బాగున్నవాటికి 'ప(ట్టం)'టం' కట్టి మీ గుర్తుగా ఉంచు కుంటున్నాం. మరోసారి అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

-మీ జైదాస్-జ్యోత్స్న

**గౌరవ కార్టూన్- శ్రీ సరసి గారి ఆశీస్సులతో...**




**మొదటి బహుమతి- రూ. 2000 పొందిన కార్టూన్**





**రెండవ బహుమతి- రూ. 1500 పొందిన కార్టూన్**






**మూడవ బహుమతి- రూ. 1000 పొందిన కార్టూన్**





## రూ. 500 చొప్పున 6 ప్రత్యేక బహుమతులు






కథ-కథనం


**యండమూరి వీరేంద్రనాథ్**
**యర్రంశెట్టి శాయి**





# కొంగుచాటు కృష్ణుడు

**గతంలో...** మనుషుల్ని సృష్టించడం చాలా సులభమని, భర్తతో సవాలు చేసి సరస్వతి ముగ్గురు మగ పిల్లల్ని, ఇద్దరు ఆడపిల్లల్ని సృష్టించింది. సరస్వతి సృష్టించిన మొదటి మనిషి పేరు మల్లెమాల బోసు. స్కూల్లో సైన్స్ టీచరు. సరస్వతి సృష్టించిన రెండో



వాడు గూటాలపల్లి ఆనందరావు, అమ్మాయిల కోసం ఎన్ని వేషాలైనా వేయటానికి వెనుదీయక పోవటం అతడి చెడుగుణం. మూడోవాడు సాత్వికరావు, పరమ సాత్వికుడు! సరస్వతి సృష్టించిన రెండో అమ్మాయి రాధ. సాత్వికరావు ఆత్మహత్య ప్రయత్నంలో బతికిపోయి...లలిత దగ్గరకు చేరతాడు. బోసు కూడా ఆత్మహత్య విఫలయత్నంలో రాధకి ఎదురౌతాడు... **ఆ తర్వాత...**

**పెళ్లయిన ఇన్నాళ్ళకి మొట్టమొదటిసారి భార్య నోట వెంట ఆ మాటలు విన్న బోసు ఆశ్చర్యపోయి... "ఎందుకు?! అని అడిగాడు.**

**"ఇక ముందు మన మధ్య ఏ గొడవలూ ఉండవు."**

**అతడు మరింత ఆశ్చర్యంగా "ఎందుకు?" మళ్ళీ అడిగాడు.**

**"భర్త చిరాగ్గా ఉండటానికీ... భార్య గయ్యాళిగా మారటానికీ, భార్యా భర్తల మధ్య దూరం పెరగటానికీ ముఖ్యకారణం ఇద్దరి మధ్యా మంచి రొమాన్సు లేకపోవడమే."**

ఇంత గొప్ప వాస్తవం ఈమెకెప్పుడు తెలిసిందా? అనుకొని... అంతలోనే ఆమె తెలుగులో పి.హెచ్.డి అనీ, మనుచరిత్ర నుంచీ శృంగారనైషధం వరకు చదివిందనీ గుర్తు వచ్చి...

"అవును! పగలు ఎన్ని గొడవలు ఉన్నా రాత్రి అయ్యేసరికి అవసరం కొద్దీ మొగుడు కాంప్రమైజ్‌కి వస్తాడు. దంపతులు ఆ విధంగా దగ్గరవటం కోసమే భగవంతుడు భార్యాభర్తల మధ్య ఒక అవసరాన్ని సృష్టించాడు." అన్నాడు.

"ద్విరుక్తటకారం!" అంది.

"అదేమిటి?"

"భార్య 'కురు చిరు' లాడినా, భర్త 'నదు నిదు' పోయినా, భాగస్వామి 'అచ్చు' కొట్టి దారికి తెచ్చుకోవాలి... అప్పుడు దాంపత్యం ద్విరుక్త 'ట'కారమై, మంచం కోళ్ళు 'ట్ట' కార శబ్దం చేస్తాయి. నదు+ఇల్లు... నట్టిల్లు... నిదు+ఊరుపు... నిట్టూరుపు."

మనసులో ఎలుకకి కృతజ్ఞతలు చెప్పుకుంటూ...

"అవును... పడక+గది... పడగ్గది! చిరు+ఎలుక... చిట్టెలుక..." అన్నాడు.

మొగుడి నెత్తి మీద మెత్తగా మొట్టి... "మీ మొహం!" అంది చనువుగా.

"నువ్వు మామూలు తెలుగు లెక్చరరువే అనుకున్నాను. కానీ నీలో ఇంత... ఏమంటారు దాన్ని... ర...... రసి... రసిక..."

"రసికత్వం!"

"ఆc! అదే. రసిక చాతుర్యం ఉన్నదను కోలేదు."

"దుష్ట సమాసం!" అన్నది లలిత.

"అంటే?..."

"ఏమీ లేదు లెండి!... 'దాంపత్యం దుష్ట సమాసం కాకుండా ఉండాలి అంటే భార్యా భర్తలు రొమాన్సులో 'సై' అంటే 'సై సై' అనేలా ఉండాలి...' అంటున్నాను."

"భార్య 'సై' అంటే, భర్త 'సై సై' అనాలి. అంతేగా నువ్వు చెపుతున్నది?" ఏడిపిస్తున్నట్టూ నవ్వాడు.

ఆమె నవ్వలేదు.

"...స్త్రీ చేతుల్లో నైపుణ్యం, చేతల్లో చాతుర్యం బయట పడాలీ అంటే మగవాడి హృదయంలో ప్రేమ, ప్రవర్తనలో ఆప్యాయత ఉండాలని అంటున్నాను. రసికత పండాలీ అంటే నాలుగు చేతుల చప్పట్లు కావాలంటున్నాను."

"నాకు ఇప్పుడు నువ్వు పూర్తిగా అర్థమయ్యావు!"

"మీరు కూడా నాకు పూర్తిగా అర్థమయ్యారు. అయితే తప్పు పూర్తిగా నాది కాదు... అప్పుడు ఒక సైంటిస్ట్‌గా మీరు మీ ప్రయోగాలలోనే ఉండిపోయారు. ఇప్పుడు

మొగుడిగా ఈ ప్రయోగశాలలో కర్తవ్యం గ్రహించారు."

అర్థం కానట్టూ చూసి... "అదేమిటి?" అన్నాడు.

"తెలుగులో రూపకాలంకార ఉపమాలంకార సమ్మేళనం!" అన్నదామె నవ్వి.

"కెమిస్ట్రీలో $HCL+2NaOH = 2NaCl+H2O$" అన్నాడు చంద్రబోస్.

✦✦✦

ఆనందంతో గట్టిగా చప్పట్లు కొట్టింది రతీదేవి.

"ఒక జంట కాపురం నిలబడిందండి. చదువుల తల్లికి మనం ఇచ్చిన వాగ్దానం సగం నెరవేరినట్టే. ఇంక రెండు జంటలు ఉన్నాయి. వాటిని కలిపితే మన పని పూర్తయినట్టే." అన్నది.

ఆ మాటలు వినపడి ఇంద్రసతి తనలో తానే నవ్వుకుంది.

✦✦✦

ఉదయం ఆనందరావుకి మెలకువ వచ్చేసరికి అతని ముఖంలో ముఖం పెట్టి చిరునవ్వుతో చూస్తూ కనిపించింది రాధ.

"లేవండి! పదయింది టైము. ఇంకో గంటలో డాడీ వచ్చేస్తారు." అంది.

"డాడీ!?" అన్న పదం ఎలక్ట్రిక్ షాక్‌లా తగిలి చటుక్కున లేచి కూర్చున్నాడు.

"మీ డాడీ కల్నల్ అన్నావు కదూ?" గుర్తు తెచ్చుకుంటూ అడిగాడు.

"అవును!"

"అంటే... ఆయన చేతిలో ఎప్పుడూ గన్ ఉంటుందా?"

"గన్ ఉండదు గానీ పిస్టల్ ఉంటుంది. అయినా మీరేం భయపడ నక్కర్లేదులెండి. మా డాడీ చాలా మంచివారు."


"మన పెళ్ళికి ఏమీ అభ్యంతరం చెప్పరు కదా?"


"చెప్పరనే అనుకుంటున్నాను. చేసుకోబోయే వాడికి నన్ను పోషించ గలిగేటంత ఆస్తిపాస్తులు ఉండాలని ఆయన కోరిక."

"ఐసీ..." అంటూ చకచక ఆలోచించ సాగాడు. తన ఇల్లూ, విరిగిన టేబిల్ టెన్నిస్ బల్లా, మరి కొందరి ఇంటరెస్టు కోసం వేసిన చాపా చూస్తే ఆ కల్నల్ ఛస్తే తమ పెళ్ళికి ఒప్పుకోడు. ఎలా ఇప్పుడు?... పోనీ ఈ రాధను వదిలేసి తన దారిన తను పోదామా అని ఆలోచించాడు గానీ... ఇంత అందాన్ని వదులుకోవటానికి మనసు ససేమిరా ఒప్పుకోవటం లేదు.

హఠాత్తుగా ఓ ఉపాయం తట్టింది!

తన పై పోర్షన్లో ఉండే రామస్వామిగారు టూర్ వెళ్ళినప్పుడల్లా తాళం






తనకి ఇచ్చి పోతూ ఉంటాడు. ఆయన ఈ ఇంటిని చాలా ఖరీదైన సామాన్లతో, నీటి చుక్క పడితే కనపడేటంత నీట్‌గా అలంకరించుకుంటాడు. ఆ తాళం తెరిచి, అక్కడి నుంచి ఆ ఖరీదైన సోఫా, కుర్చీలు, విగ్రహాలు, టేబిల్ ఫ్యాన్ లాంటివి తెచ్చి తన గదిలో పెడితే... కాబోయే మావగారికి తన పై మంచి ఇంప్రెషన్ పడుతుంది.

అతనా విధమైన దుష్ట భూయిష్ట స్పష్టాస్పష్ట మథనంలో ఉండగా...

"ఇదిగో కాఫీ!" అంటూ రాధ కాఫీ తీసుకొచ్చి అందించింది.

ఆ రోజు శుక్రవారం.

రాధ తలంటుకున్న దేవకన్యలా ఉంది.

'ఈమె ప్రియుడు ఎవరో గాని బహు అదృష్టవంతుడు' అని సాత్వికరావు గురించి అనుకున్నాడు మనసులో.

కాఫీ తాగుతుంటే... 'కొంపదీసి ఆమె ఒరిజినల్ ప్రియుడు మధ్యలో అక్కడికి రాడు కదా! వస్తే అంతా రసాభాస అయిపోతుందేమో' అని మరో అనుమానం వచ్చింది.

కాఫీ తాగటం పూర్తి చేసి... "ఓకే రాధా! నేనింక వెళ్తాను. అన్నట్లు చెప్పటం మరచిపోయాను. నేనిప్పుడు ఇల్లు మారాను. మీకు తెలీదు కదూ? ఇదిగో అడ్రస్!" అంటూ అడ్రస్ కార్డు ఇచ్చాడు.

రాధ ఆశ్చర్యపోయింది.

"అదేమిటి! మీరు వర్క్ చేసే బ్యాంక్ పక్కనే రూము అన్నారు కదా?"

"ఆc! అన్నాను. ఆ మర్నాడే రోడ్డు వెడల్పు కార్యక్రమంలో నా గది బాత్రూము పడగొట్టేశారు. అప్పట్నుంచీ ఈ కొత్త ఇంట్లో ఉంటున్నాను."

"రక్షించారు. మీరు చెప్పకపోతే మా డాడీని ఆ బాత్రూం లేని ఇంటికి తీసుకెళ్ళి నానా చివాట్లూ తినేదానిని."

"ఓహో! మీ డాడీ దయబెటిక్కా?... సరే! సాయంత్రం మీకోసం ఎదురు చూస్తుంటాను. సీయూ..." అంటూ ఆమె బుగ్గల మీద సుతారంగా ముద్దు పెట్టుకోబోయాడు. ఆమె ఏ మాత్రం కాస్త కరిగినా పెదవుల వరకు రావచ్చని ఆశ... కానీ ఆమె అతడి మొహాన్ని దూరంగా తోసి, ఆపై గుమ్మం వరకూ తోసి, గడప దగ్గర నిలబడి చేయి ఊపింది.

✦✦✦

"ఈహ్హిహ్హి" అంటూ నవ్వాడు ట్రిబుల్‌జీరో.

"సంగతేమిటో చెప్పకుండా ఏవిcటా వెకిలి నవ్వు?" చిరాగ్గా అడిగాడు బషీర్.

"సినిమాల్లో సీక్రెట్ ఏజెంట్లు రహస్యాలు మాట్లాడేటప్పుడు ముందు కొంచెం సేపు నవ్వుతారు కదా అలా అన్నమాట. హ్హి హ్హి!"

"ఇంతకూ సంగతేమిటో చెప్పు... నాకు స్కూలుకి టైమవుతోంది!" అన్నాడు బషీర్.

ఇద్దరూ ఇరానీ హోటల్లో కూర్చుని ఉన్నారు.


"ఇహ్హిహ్హి... చాలా సీక్రెట్ గురూ! ఎలా చెప్పటం?"

"ఎవరికీ తెలీకుండా కోడ్ లాంగ్వేజ్‌లో మాట్లాడు."

"ఓకే గురూ! సంగతేమిటంటే కచం కంద్ర కబో కస్ కఒ కక కకొ కత్త కసీ కక్రె కట్ కఫా కర్మ కలా కక కని కపె కట్టా కదు!" ఎగ్జయిట్‌మెంటుతో అన్నాడు.

'భళ్ళు భళ్లు' మంటూ బాంబు పేలినట్టు బిగ్గరగా శబ్దం వినిపించింది.

ట్రిబుల్‌జీరో ఉలిక్కిపడి–"ఏమిటది? మిషన్



గన్ శబ్దంలా ఉంది" అన్నాడు భయ పడుతూ.

"గన్నూ లేదు. పాడూ లేదు. మన పక్కన కూర్చున్నోడు నవ్వాడు!" అన్నాడు బషీర్.

జీరో జీరో జీరో అతడి వైపు తిరిగి... "ఏయ్! ఎందుకలా నవ్వుతున్నావు?" అని అడిగాడు.

"మేము అయిదో క్లాసులో సైన్సు టీచర్ని చూస్తూ... 'క' భాష ఇలానే మాట్లాడుకునే వాళ్ళం... నువ్వు ఇప్పుడు 'చంద్రబోసు సీక్రెట్ ఫార్ములా ఒకటి కనిపెట్టాడు.' అన్నావ్ కదూ? భళ్ళు! భళ్లు!!" అంటూ నవ్వాడు.

ఇద్దరూ మాడిపోయిన మొహాలతో బయటికొచ్చారు.

"ఇంకో మంచి ప్లేస్ ఉంది. పద! అక్కడయితే మన సీక్రెట్లు ఎవ్వరూ వినరు." అన్నాడు బషీర్.

ఇద్దరూ పోలీస్ స్టేషన్ దగ్గరకు చేరుకున్నారు.

"ఇప్పుడు మామూలు భాషలో చెప్పు!" అన్నాడు బషీర్.

"నీకేం మతిపోయిందా!ఇది పోలీస్ స్టేషన్!" కంగారుగా అన్నాడు త్రిబుల్-జీరో.

"తెలుసు లేవోయ్! పోలీస్ స్టేషన్లు ఎలాంటి రహస్యాలకయినా ఉత్తమ స్థావరాలు. ఎవరయినా వచ్చి కంప్లయింట్ ఇచ్చేవరకూ వాళ్ళు ఏం విన్నా, చూసినా పట్టించుకోరు."

త్రిబుల్-జీరో ముఖం ఆనందంతో వెలిగిపోయింది.

"హ్హిహ్హి...అబ్బ! ఎంత పచ్చి నిజం చెప్పావ్ గురూ! మా ఇంటి పక్కన రోడ్డు మీద మర్డర్ జరిగితే ఎవరూ కంప్లయింట్ ఇవ్వలేదని..."

"ఆపు!" గట్టిగా అరిచాడు బషీర్.

త్రిబుల్-జీరో ఆపేశాడు.


"ఆ సూపర్ రాట్ మనమిద్దరం చూసాం కదా!... ఇప్పుడు మళ్ళీ కొత్తగా ఈ సీక్రెట్ ఫార్ములా దేని గురించో చెప్పి అఘోరించు."

"అదే గురూ! ఈహ్హిహ్హి...చంద్రబోసు తాను కనిపెట్టిన మందు వాళ్ళ ఇంట్లో ఆ సూపర్రాట్ మీద ప్రయోగించాడు... దానికి వెంటనే

## నవ్వు కొమ్మచ్చి




సరసి












యవ్వనం వచ్చి ఇంటి నిండా కొన్ని వందల ఎలుక పిల్లలు పుట్టుకొచ్చాయి."

"ఈ విషయం నీకెలా తెలిసింది?"

"వాళ్ళ పడగ్గది కిటికీ పక్కనే కూర్చుని నన్ను రోజూ అన్నీ వినమన్నావు కదా! నెల రోజుల నుంచీ అదే పనిలో ఉన్నాను. ఆ కాలనీ వాళ్ళు ఇచ్చిన కాంట్రాక్ట్ బేసిస్ మీద, డబ్బుల కోసం ఆ ఎలుక పిల్లలన్నిటినీ వారం రోజుల క్రితం తీసుకెళ్ళి ఊరవతల పారేశాను!... చుక్క మందుకి పది పిల్లలు గ్యారంటీ!" అన్నాడు.

బషీర్‌కి ఒళ్ళు మండిపోయింది.

"ఎలుక్కి పిల్లలు పుట్టే ఫార్ములా పాకిస్తాన్‌కి ఏం ఉపయోగ పడుతుందిరా ఇబ్నేల్ ఫాష్కా (అరబిక్‌లో ఒక బూతుమాట). ఇప్పటికే జనం ఎక్కువై, డబ్బులు తక్కువై చస్తున్నారు వాళ్ళు. ఏదయినా మిలిటరీకి పనికొచ్చే ఫార్ములా అమ్మితేనే మనకి నాలుగు డబ్బులొస్తాయి."

"అబ్బా! చెప్పేది పూర్తిగా విను గురూ... ఆ మందు తాగితే ఎంతటి ముసలాడికయినా యవ్వనం వచ్చేస్తుంది. పాకిస్తాన్ మిలిటరీకి దాన్ని మనం సప్లయ్ చేస్తే ఆ దేశం సిపాయి లందరికీ యవ్వనం వచ్చేస్తుంది."

"ఆహా! అద్భుతం!... వెంటనే మనం ఈ విషయం మన బాస్‌కి చెప్పేద్దాం!..." అని జేబులో నుంచి అగ్గిపెట్టె ఫోను తీసి... "బాస్! బ్రహ్మాండమయిన సీక్రెట్!" అంటూ ఎగ్జయిటింగ్‌గా అరిచాడు.

"ఏమిటది?" అడిగాడు కిళ్ళీ కొట్టు వెంకటేశ్వర్లు ఉరఫ్ వాలీద్ అహమ్మద్.

"ఇదిగో! మన జూనియర్ కమాండర్ చీఫ్ బషీర్‌తో మాట్లాడు."

బషీర్ అగ్గిపెట్టె తెరిచి అందులో నోరు పెట్టి రహస్యంగా... "ఎలక్కి యవ్వనం!" అన్నాడు.

వెంకటేశ్వర్లు అదిరిపడి... "పిలక్కి యవ్వనమా?" అన్నాడు.

"పిలక కాదు...ఎలక... ఎలక్కి యవ్వనం!" అరిచాడు.

ఆ మాటలు సరిగ్గా వినపడక పోవటంతో మళ్ళీ– "ఏవిఁటీ? యవ్వనమా?" అంటూ ఇంకా గట్టిగా అరిచాడు వెంకట్.


షాపు దగ్గర నిలబడి ఉన్న కస్టమర్లు... 'యవ్వనం' అన్న మాటకి అట్రాక్ట్ అయి... ఆసక్తిగా వినసాగారు.

బోసు పరిశోధన గురించి ఇద్దరూ అలా అరిచి అరిచి అరగంట సేపు... వివరాలన్నీ మాట్లాడుకునే సరికి షాపు దగ్గర బోల్డు మంది జనం పోగయి కనిపించారు.

వెంకటేశ్వర్లు విస్తుబోయి "ఏమిటి? మీకేం కావాలి?" అని అడిగాడు.

"అదేనయ్యా, యవ్వనం కోసం ఆ చంద్ర బోసు అనే వాడెవరో మందు కనిపెట్టాడ న్నారుగా. దాన్ని మీరు పాకిస్తాన్‌కి పంపించే ముందు మాకు కొంచెం సప్లయ్ చేస్తారే మోనని... ఊరికే ఏమీ అక్కర్లేదు. మేమూ డబ్బిస్తాంలే..."

"మీకెలా తెలిసిందా విషయం?" **(సశేషం)**






## ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం (14,నవంబర్) సందర్భంగా

హాస్యానందం సౌజన్యంతో

# రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ & డాక్టర్స్ స్మైల్ క్లబ్, గుంటూరు వారు నిర్వహిస్తున్న

# కార్టూన్ల పోటీ

## అంశం: నవ్వుతూ తగ్గుదాం!

**రూ.500/-లు చొప్పున 10 కార్టూన్‌లకు**

**బహుమతులు & ప్రశంసాపత్రం**



*నిబంధనలు:*

- ✦ షుగర్ వ్యాధి రావడానికి కారణాల్లో ముఖ్యమైనది 'స్థూలకాయం(Obesity). బరువు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలతో, సూచనలతో కార్టూన్లు పంపించండి.
- ✦ పేషేంట్లను కించపరిచేటట్లు, భయపెట్టేటట్లు కార్టూన్లు ఉండకూడదు.
- ✦ ఆరోగ్యంగా ఉండేందుకు అవగాహన పరిచేటట్లు కార్టూన్లు ఉండాలి.
- ✦ బహుమతి పొందిన కార్టూన్లు జనవరి,2026 హాస్యానందంలో ప్రకటిస్తాం.
- ✦ మీ కార్టూన్లు 'ఈ-మెయిల్‌కు పంపండి....

**hasyanandampoteelu@gmail.com**

| | |
|---|---|
| *With best compliments from* | Dr.V.V.Rama Kumar,<br>**S.V.R. Diabetes Care & Research Centre**<br>Kothapeta, Guntur-522 001 |

**కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ- డిశంబర్-10,2025**

# నవ్వులాట



గాంధీ మనోహర్, 98490 51846

## ప్రేమ వయా పెళ్లి వరకు

**'వేర్ డ్రామా బిగిన్స్ లాజిక్ ఎండ్స్' ఈ సూత్రం సినిమా కథలకు వర్తిస్తుంది అని అంటారు. కానీ మనుషుల నిజ జీవితాలకు కూడా ఇది అప్లై అవుతుంది. అందుకు సిరి, కొండబాబుల ప్రేమాయణమే దొడ్డ ఉదాహరణ.**

జీవితంలో సెటిల్ అయ్యే వరకు ప్రేమ జోలికి వెళ్ళకుండా బుద్ధిగా చదువుకుని... ఉద్యోగం తెచ్చుకున్నాడు కొండబాబు. ఇప్పుడు ఎవరినైనా ప్రేమించి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

ఆ ప్రయత్నాల్లో వుండగా... సిరి అనే అమ్మాయి తారసపడింది. సినిమాల్లో హీరోయిన్ ఇంట్రడక్షన్ సీన్లో ఆమె అందాన్ని సినీ దర్శకులు విడమర్చి చూపించినట్టుగా కొండబాబు సిరిని అలాగే పరికించి చూశాడు. ఫైనల్గా పెళ్ళంటూ చేసుకుంటే సిరినే చేసుకోవాలని డీప్గా డిసైడ్ చేసుకున్నాడు.

ఆ రోజు లగాయతు సిరి 'వేర్ అబౌట్స్' తో పాటు సిరి వాళ్ళ నాన్న పేరు భూపతనీ, ఆయన వడ్డీ వ్యాపారనీ. ఈ పిల్లకి పెళ్లి చేసే ప్రయత్నాల్లో వున్నాడని తెల్సుకున్నాడు.


సిరిని రోజూ ఫాలో అయ్యే కొండబాబు ఆమె వెళ్ళిన ఓ పెళ్ళికి కూడా వెళ్ళాడు. అక్కడ ఓ సిచ్యుయేషన్ క్రియేట్ చేసుకుని... సిరితో పరిచయం పెంచుకున్నాడు. విత్ ఇన్ స్పాన్ ఆఫ్ వన్ అవర్ లో సిరికి కొండబాబు లవ్ ప్రపోజ్ చేశాడు. సినిమాల్లో స్టార్ హీరోలతో హీరోయిన్స్... పుసుక్కున లవ్వు పడినట్టుగా కొండబాబు తో సిరి ప్రేమలో పడిపోయింది.

దాంతో కొండబాబు ప్రేమ ప్రపోజల్కు వెంటనే 'డబుల్ ఓకే' అని చెప్పేసింది.

ఆ పెళ్లిలోనే ఇద్దరూ కల్సి తిరిగారు. ప్రేమగా మాట్లాడుకున్నారు. పక్కపక్కనే కూర్చోని భోం చేస్తూ ఒకరికొకరు తినిపించుకున్నారు.

ఈ విధంగా వాళ్ళకు దొరికిన విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ... ఆ పెళ్లి అయిపోయే వరకు ఇద్దరూ ప్రేమ మాధుర్యాన్ని పొందారు.

ఆ తర్వాత ప్రేమైక జీవులుగా ప్రేమ పక్షులుగా ఎక్కడెక్కడో తిరుగుతూ ఏటో ఎగిరి పోతూ ప్రేమామృతాన్ని తాగుతూ, తూగుతూ ఆస్వాదిస్తూ భూలోక స్వర్గంలో విహరించారు.




సరిగ్గా అప్పుడే విధి వికటించింది.

వారి ప్రేమబంధాన్ని చూసి కన్ను కుట్టుంది.

సిరి నుండి కొండబాబుని వేరు చేసింది.

ఆ విధి ఎవరో కాదు సిరి ఫాదర్ భూపతి.

నిన్నటి రోజు బికారి రెస్టారెంట్లో కొండబాబు, సిరి ఒకే కూల్డ్రింక్ బాటిల్లో రెండు స్ట్రా పెట్టుకుని ఇద్దరూ లబుక్కు లబుక్కు అని తాగుతూ వున్నారు.

ఇంతలో అనుకోకుండా అక్కడికి వచ్చిన భూపతి ఆ రొమాంటిక్ సీన్ చూసి ఓర్వలేక సిరిని కొట్టి... అక్కడి నుండి బలవంతంగా తీసుకుని వెళ్ళిపోయాడు.

కొండబాబు సినిమాలో హీరో కాదు కాబట్టి, భూపతి దుశ్చర్యకు ఎదురు తిరగకుండా... నోర్మూస్కోని ప్రేక్షకపాత్ర వహించాడు.

అక్కడున్న జనాలు కొండబాబుని చేతగాని వాడిలా చూస్తుండడంతో గిల్ట్ గా ఫీల్ అయి అక్కడి నుండి జారుకున్నాడు.

✦✦✦

రాత్రి పది గంటల తర్వాత సిరికి కాల్ చేశాడు కొండబాబు.

స్విచాఫ్ అని వచ్చింది.

విచలిత మనస్కుడైన కొండబాబు ఆ రాత్రంతా నిద్ర పోలేక మేలుకుని సెల్ ఫోన్లో రీల్స్ చూసుకుంటూ ఉండిపోయాడు.

మరుసటిరోజు సిరి ఇంటికి కొండబాబు వెళ్ళాడు.

కాని లోపలికి వెళ్ళే ధైర్యం లేక హాఫ్ డే అంతా అక్కడే పడిగాపులు కాచి... తర్వాత ఇంటికి వచ్చేశాడు.

ఇలా వారం రోజులు గడిచాక ఒక రోజు ప్రొద్దున్నే ఓ అన్నోన్ నెంబర్ నుండి కొండబాబుకి కాల్ వచ్చింది.

లిఫ్ట్ చేశాడు. ఫోన్ చేసింది సిరి.

"మా నాన్న నా ఫోన్ తీసేసుకున్నాడు. ఇది మా పనిమనిషిది. సాయంత్రం ఐదు గంటలకు ఆవారా పార్క్కు రా!... నేను అక్కడికి వస్తాను." అని చెప్పి కాల్ కట్ చేసింది సిరి.

మూడు గంటలకే ఆవారా పార్క్ చేరుకొని వెయిట్ చేస్తూ కూర్చున్నాడు కొండబాబు.

ఐదింటికి సిరి వచ్చింది.




ఇద్దరూ పార్క్‌లో మాట్లాడుకుంటూ కూర్చున్నారు.

"మా నాన్న ఎన్నారై సంబంధం చూశాననీ ఆ అబ్బాయినే పెళ్లి చేసుకోవాలని నా మీద తీవ్ర వత్తిడి చేస్తున్నాడు. నాకు నిన్ను తప్ప ఎవర్నీ చేసుకోవడం ఇష్టంలేదు." అని చెప్పి భోరున విలపించింది.

సిరిని ఓదార్చుతూ... ఆమెని తన ఒళ్లో పడుకోబెట్టుకున్నాడు కొండబాబు.

ఇంతలో విలన్‌లా భూపతి ఎంట్రీ ఇచ్చి కొండబాబుతో ఆవేశంగా– "రేయ్!... మరోసారి నా కూతురితో నువ్వు ఇలా కనిపించావంటే...ఆ రోజే నీకు డెత్ సర్టిఫికెట్ వస్తుంది!" అని సిరిని జుట్టు పట్టుకుని కొట్టుకుంటూ తీసుకెళ్ళిపోయాడు భూపతి.

భూపతి మీదికి సినిమాల్లో హీరోలా రెచ్చిపోకుండా... చేతకాని వాడిలా వుండి పోయినందుకు మళ్ళీ గిల్ట్‌గా ఫీల్ అయ్యాడు కొండబాబు.

✦✦✦

మరోరోజు కొండబాబు ఇంటికి సిరి వచ్చింది.

ఇది ఎలాగో తెల్సుకున్న భూపతి వచ్చేశాడు. నానా వీరంగం చేసి కొండబాబు మీద చెయ్యి చేసుకున్నాడు. ఆ దరిమిలా సిరి ని బలవంతంగా లాక్కోని వెళ్తున్న భూపతి ఆగి... అత్యంత ఆవేశంగా– " రేయ్ బద్మాష్ బడవ! ఇదే నీకు తుది వార్నింగ్! మరోసారి ఇలాంటి సీన్ రిపీట్ అయితే... బోలే బాబా మీద ఒట్టేసి చెబుతున్నా... నిన్ను చంపీ సిమెంట్, కంకర, ఇసుక కలిపే మిక్చర్‌లో వేసి పోలీసువాళ్లకు నీ ఆనవాళ్ళు కూడా దొరక్కుండా చేస్తా!" అని హెచ్చరించి వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి కొండబాబుకు అన్నం తినబుద్ధి కాలేదు. పిజ్జా తెప్పించుకుని... అది మాత్రం తిని పడుకున్నాడు.

ఎంతసేపైనా నిద్ర రాక పోవడంతో సిరిని తలుచుకుంటూ... అలాగే సినిమాలు చూసుకుంటూ రాత్రంతా గడిపేశాడు.

రెండురోజుల తర్వాత సిరి తమ పనిమనిషి ఫోన్ నుండి కొండబాబుకు కాల్ చేసి–

"రాత్రి నైన్ ఫార్టీ ఫైవ్‌కి మీ ఇంటికి దగ్గర వున్న ఉచిత మరుగుదొడ్ల దగ్గరకు లగేజీతో వచ్చేయ్! నేనూ అక్కడికి వస్తాను. ఇద్దరమూ ఎక్కడికైనా లేచిపోయి పెళ్లి చేసుకుందాం!" అని చెప్పి భళ్ళున కాల్ కట్ చేసింది.

సిరి చెప్పిన ప్లేస్‌కు కొండబాబు లగేజీ తో వచ్చి వెయిట్ చేస్తున్నాడు.

కాసేపయ్యాక సిరి కూడా వచ్చింది.

ఇంతలో బెంగుళూరు బస్సు రావడంతో అందులో ఇద్దరూ ఎక్కి కూర్చున్నారు.


"బెంగుళూరు వెళ్ళాక రేపే మనం పెళ్లి చేసుకుందాం. రెండేళ్ళ పాటు మా నాన్నకి మన ఆచూకి తెలియకుండా గడిపేద్దాం. అప్పటికి మనకు పాపో బాబో పుట్టుంటారు. అప్పుడు మా డాడీ మనల్ని ఏమీ చేయలేడు." అని ఫ్యూచర్ ప్లాన్స్ చెప్పింది సిరి.

"సరే!" అన్నాడు కొండబాబు.

బెంగుళూరు చేరాక కొండబాబు, సిరి ఓ గుడిలో పెళ్లి చేసుకున్నారు.

కొండబాబు తన ఆఫీస్ వాళ్ళని రిక్వెస్ట్ చేసుకుని తనని బెంగుళూరు బ్రాంచీకి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు.

సిరి,కొండబాబు అన్యోన్యంగా వుంటూ ఏ బెడదలు లేని లైఫ్‌ని ఎంజాయ్ చేయ సాగేరు.



ఎప్పుడైనా సిరి మీద కొండబాబుకు కోపం వచ్చి గొడవ పడితే...

"మా ఇంట్లో వాళ్ళని కాదనుకుని వచ్చి... నిన్ను పెళ్లి చేసుకున్నందుకు నాకు ఇలా జరగాల్సిందేలే!" అని ఏడ్చుకుంటూ అనేది.

దాంతో కొండబాబు సారీ చెప్పి సిరిని ఓదార్చేవాడు.

ఈ విధంగా కొన్నాళ్ళు గడిచాక సిరి నెల తప్పింది.

తర్వాత వాళ్ళకు ఓ కొడుకు పుట్టాడు.


"ఇక మన గురించి మా నాన్నకు తెల్సినా మనల్ని ఏమీ అనడు... కాబట్టి ఇక మనం మా ఊరు వెళ్దాం!" అని సిరి అంది.

"వద్దు సిరి!... మీ నాన్నని కాదని నువ్వూ నేను పెళ్లి చేసుకున్నామని మన మీద ఆయనకు పీకల్లోతు కోపం వుంటుంది... ఇప్పుడు గానీ మనం వెళ్తే మీ నాన్న జైలుకు వెళ్ళే అవకాశం వుంది." అని అన్నాడు కొండబాబు.

"మా నాన్న జైలుకెందుకు వెళ్తాడు?" అర్థం కాక అడిగింది సిరి.

"మనం వెళ్తే మనల్ని మీ నాన్న గ్యారంటీగా చంపేస్తాడు... అప్పుడు జైలుకు వెళ్తాడుగా!" అన్నాడు కొండబాబు.

"మా నాన్న సంగతి నాకు బాగా తెల్సు! ఆయన అలాంటి పనేమీ చేయడు... మనం వస్తున్నట్టు ఇందాకే ఫోన్ చేసి చెబితే, హ్యాపీగా ఫీల్ అయ్యాడు. " అని చెప్పి కొండబాబుని సిరి కన్విన్స్ చేసింది.




వన్ ఫైన్ డే కొండబాబు భయపడుతూనే సిరితో కల్సి ఊరెళ్ళాడు.

✦✦✦

వీళ్ళని చూడగానే భూపతి ఆనందంగా వచ్చి మనవడిని చేతుల్లోకి తీసుకున్నాడు.

కొండబాబుని– "అల్లుడూ.. అల్లుడూ!" అని సంబోధిస్తూ హ్యాపీగా మాట్లాడుతూ వున్నాడు.

భూపతి తనతో ఇంత ఉల్లాసంగా ఉత్సాహంగా మాట్లాడుతుండడంతో కారణం ఏమై వుంటుందా అని కొండబాబు ఆలోచిస్తూ ఉండిపోయాడు.

ఈ కథ ఇంతటితో అయిపోలేదు.

ఇందులో ఓ హిడెన్ సీక్రెట్ వుంది.

✦✦✦

సిరి పెళ్ళికెళ్ళి అక్కడ కొండబాబుతో లవ్‌లో పడ్డ విషయం తన నాన్న భూపతితో చెప్పి అతనినే పెళ్ళిచేసుకుంటానని ప్రకటించింది.

"ఓకేమ్మా!... కానీ నేను మీ ప్రేమని ఒప్పుకోనట్టు నటిస్తా..." అన్నాడు భూపతి.


"ఎందుకు నాన్న?" అండర్ స్టాండ్ కాక అడిగింది సిరి.

" నేను ప్రేమకి ఎంత అడ్డు చెబితే అతనికి నీ మీద అంత లవ్వు రెట్టింపు అవుతుంది... అప్పుడు ఎక్కడికైనా వెళ్ళిపోయి పెళ్లి చేసుకోండి. ముఖ్యంగా పెళ్లి ఖర్చులు తప్పిపోతాయి...

ఇకపోతే నన్ను కాదనుకుని కొండబాబుని పెళ్లి చేసుకున్నావ్ కాబట్టి నీ పద్ధతులు తనకి నచ్చకపోయినా నిన్ను బాగా చూసుకుంటాడు. ఆ తర్వాత మీకు పాపో బాబో పుట్టాక ఇక్కడికి రండి!" అని చెప్పాడు భూపతి.

సిరి తన నాన్న చెప్పినట్టే పాటించింది.

ఈ గూడుపుఠాణి తెలీని కొండబాబు ఇంకా భూపతి గురించి ఆలోచిస్తూనే వున్నాడు.







# కొత్త పుస్తకాలు


ప్రముఖ కవి, రచయిత **'కళారత్న' బ్నిం** అందించిన ఓ వినూత్న రచన–
**తేటగీతి స్వగతాలు సెల్ఫీ రామాయణం–**
ఇది మాట్లాడే రామాయణ పుస్తకం...
157 పేజీల ఫోటో ఆల్బం! 'బై లింగ్యుయల్ 'పుస్తకం!
ఈ సెల్ఫీ రామాయణం ఏమిటి? శ్రీరామ పరివారం అంతా తమ గురించి తాము చెప్పుకోవటం...
ప్రతి పేజీలోనూ ఆ పాత్ర 'స్వగతం' గా తనను పరిచయం చేసుకోవటం... దానికి సంబంధించిన ఓ రేఖా చిత్రం... తేట గీతి పద్యానికి తెలుగు, ఆంగ్ల భాషల్లో క్లుప్తమైన వ్యాఖ్యానం... వెరసి– రామాయణ సారతమ సంగ్రహం...ఈ బొమ్మల రామాయణం!
రామాయణంలో ప్రధాన పాత్రలు అన్నీ ఈ పుస్తకంలో దర్శమిస్తాయి... మనతో మాట్లాడతాయి.
"తెల్గురాదు అంకుల్' తరం వారికి 'ఇంగ్లీషు'మాధ్యమంలో వ్రాసిన రైటప్ భాషాభివృద్ధికీ, రామాయణ పరిచయాన్ని గావిస్తుంది. అక్షజ్ఞ అధినేత వెంకట్ సులభశైలిలో 'బ్నిం' రచనకు ఆంగ్లంలో చేసిన అనువాదం బాగుంది.
**అక్షజ్ఞ ప్రచురణ – వెల : 200/– మాత్రమే !**
వివరాలకోసం సంప్రదించండి–
8712729057,8341450673


**–బి.ఎస్.శర్మ**










# తిక్క పనులు

దినవహి సత్యవతి, 9790752180

**"ఏమండీ! ఏమండోయ్ మిమ్మల్నే... చడీచప్పుడూ లేదు... ఎక్కడున్నారు?" పొలికేకలు పెట్టింది గజగామిని.**

**"ఎందుకే అలా అరుస్తున్నావు పొద్దున పొద్దున్నే...చుట్టుప్రక్కల వాళ్ళు ఝడుసుకునేలా!" మిద్దె మీదనుంచి తొంగిచూస్తూ కోప్పడ్డాడు బక్కేశ్వరరావు.**

"ఇంతకీ అయ్యగారు అక్కడేం చేస్తున్నట్లో?" అనుమానంగా అడిగింది గజగామిని ఉర్ఫ్ బక్కేశ్వర్రావు భార్యామణి.

"ఏదో చేస్తున్నాలేవే! అన్నీ నీకు చెప్పాలా?" మేడ దిగి వస్తూ విసుక్కున్నాడు.

"ఊc! అంతేలేండి... ఈ కీళ్ళ నొప్పులతో నేనెలాగూ మేడెక్కలేను కదా! అందుకని పిల్లిలా మేడమీద జేరి... ఏదో వెధవ పని చేస్తూనే ఉండుంటారు, నాకు తెలియదా ఏమిటీ?" పక్కింటి మేడపైన పచార్లు చేస్తున్న పదహారేళ్ళ పడుచుని చూస్తూ మెటికలు విరిచింది.

"ఇంతకీ ఎందుకంత గట్టిగా అరిచావో చెప్పి ఏడు!"

"ఏమిటీ మాటలు మీరుతున్నారు? నాకు కాళ్ళే అరిగాయి చేతులు కాదు... జాగ్రత్త!" తర్జని చూపి బెదిరించింది.

"అబ్బా! ఏదో అలవాట్లో పొరపాటుగా అదే అదే పొరపాటులో అలవాటుగా నోరు జారింది లేవే గజం! ఇంతకీ విషయం చెప్పు!"


"చెప్తాగానీ ముందా గజం అని పిలవడం మానుకుంటారా?" ఉరిమింది.

"అబ్బా!... అలాగేలేవే ముందు సంగతి చెప్పు!" అసహనం ప్రదర్శించాడు.

"ఊc!...అలా రండి దారికి... రేపు మధ్యాహ్నం బండికి నా వేలువిడిచిన మేనమామ మనవరాలు, కాంతం, కుటుంబంతో సహా వస్తోందిట మనింట్లో నాలుగు రోజులు ఉండిపోవడానికి!"

భార్య చెప్పినది వినగానే గుండెపైన గుదిబండ పడినట్లైంది బక్కేశ్వరుడికి.

'అమ్మో! ఆవిడే!! అసలది ఉత్తి కాంతం కాదు సూర్యకాంతం. ఇంకా ఆ సూర్యకాంతమైనా నయం... పాపం సినిమాల్లో చివరి ఘట్టంలో మంచిదైపోతుంది కానీ ఇది నన్నూ, నా కాపురాన్నీ చివరి ఘట్టానికి తీసుకెళ్ళేంత సమర్థురాలు! ఇదివరకు ఒకసారి వచ్చినందుకే మా కాపరం విడాకులదాకా వెళ్ళింది... ఇప్పుడొచ్చి ఇంకేం చేస్తుందో?'




"ఏమిటండీ అలా... ఉలుకూ పలుకూ లేకుండా ఉండిపోయారు? మీకు సంతోషంగా లేదా?!" ఆలోచనలో మునిగిన భర్తని అనుమానంగా చూసింది గజం.

"నీకు సంతోషంగా ఉంది కదా... నాకదే చాలు! నీ ఆనందమే నా దౌర్భా..." అనబోయి నాలిక్కరుచుకుని... "అదేనే నీ సంతోషమే నా సౌభాగ్యం అంటున్నానంతే!"

"ఊ...సర్లేండి సంబడం!" మూతి మూడు వంకర్లు తిప్పింది.

'సంబరమా చట్టుబండలా?!... అయినా పొద్దున్నుంచీ కాకి కావుకావుమని అరుస్తోన్నప్పుడే అనుకున్నాను ఇలాంటి ఉపద్రవమేదో ముంచుకు రాబోతోందని...' మెల్లగా తనలో తానే గొణుక్కున్నాడు బక్కేశ్వరుడు.

"ఏమంటున్నారూ?..." గదిమింది.

"అబ్బే...అబ్బెబ్బే...ఏం లేదే...నాలుగు రోజులు ఉంటారంటే ఎంత పని ఉంటుంది? ఎక్కడనుంచి మొదలు పెట్టాలా అని ఆలోచిస్తున్నాను అంతే!" అన్నాడు.

"ఆ ఆలోచనేదో నేను చేస్తానుగానీ, వాళ్ళున్నన్ని రోజులూ మీరెలాంటి పిచ్చిపనులూ చేయకుండా ఉంటే అంతే చాలు!"

"పిచ్చిపనులా! నేనేం చేసానే?" అమాయకంగా ముఖం పెట్టాడు.

"అసలు చేసేవన్నీ అవేగా...ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి... క్రితంసారి వాళ్లొచ్చినప్పుడు ఏం చేసారో... అవ్వ! మీరు చేసే పనులు ఎవరైనా వింటే నవ్విపోతారు. మావాళ్ళందరిలో నా పరువు తీసిపారేసేరు కదా?!" ఈసడింపుగా అంది వంటింట్లోకి వెళుతూ.

'అంత కానిపని నేనేం చేసానబ్బా?' జుట్టు పీక్కుంటూ ఆలోచనలోపడ్డాడు బక్కేశ్వరుడు.

"చాలా చాలు ఇక ఆపండి!" గజం గావుకేక విని భయంతో కొయ్యబారిపోయాడు మళ్ళీ ఏమైందోనని.

"ఉన్న ఆ నాలుగు వెంట్రుకలూ కూడా పీకేసుకుంటే ఇక మీ ముఖం చూడక్కరలేదు. అసలే కాంతం వాళ్ళు పిల్లలతో వస్తున్నారు. మిమ్మల్ని ఇలా చూసారంటే ఆ పిల్లపిచుకలు



ఝుడుసుకోగలరు!" కాఫీ కప్పు భర్త చేతికి యిస్తూ అంది.

"అదికాదే... నేను చేసిన పిచ్చిపనేమిటా అని ఆలోచిస్తూ..." నీళ్ళునమిలాడు.

"ఖర్మ...ఖర్మ! బుర్ర ఎలాగూ శూన్యమే... దానికి మతిమరుపు కూడా తోడయ్యిందా?" నుదురు బాదుకుంది.

ఒకదాని తరువాత ఒకటిగా గజం వేస్తున్న అక్షింతల తాకిడికి... సగం బట్టతల వాచి పోతుంటే తెల్లముఖం వేసాడు బక్కేశ్వరుడు.

"అర్ధరాత్రి పూట చడీచప్పుడూ కాకుండా కాంతం వాళ్ళ బంగారురంగు కుక్కపిల్లని మేడ మీదకి తీసుకెళ్ళి...అవ్వ! మీరు చేసిన నిర్వాకానికి వాళ్ళకి మతిపోయి మర్నాడే పలాయనం చిత్తగించారు ...గుర్తొచ్చిందా?"

భర్త ముఖంలో ఆ సంఘటన గుర్తొచ్చిన ఛాయలేమీ కనపడక పోయేటప్పటికి, దీర్ఘంగా నిట్టూర్చి... "అంత అందమైన కుక్కపిల్ల తోక వంకరగా ఉంటే బాగుండలేదని, తోకని నిటారుగా చేస్తానంటూ దానికి రెండువైపులా రెండు కర్ర ముక్కలు పెట్టి గట్టిగా పురికోసతో కట్టారు కదలకుండా...ఇప్పటికైనా గుర్తొచ్చిందా?"

"ఆ...ఆ...వచ్చింది... వచ్చింది... నువ్వే చెప్పు గజం... అదేనే నా ముద్దుల భార్యామణీ, ఆ కుక్కపిల్ల అందానికి తోడు... తోక కూడా నిటారుగా ఉంటే... అది శునకాలకెల్లా రాజులాగా ఉంటుందా ఉండదా?" అమాయకంగా అడిగాడు.

"అయ్యో దేవుడా!...మీవంటి మూర్ఖశిఖామణికి చెప్పడం ఆ బ్రహ్మతరం కూడా కాదు." విసురుగా అని ఖాళి కాఫీ కప్పులు తీసుకుని వంటింటివైపు అడుగులు వేసిన గజాన్ని చూసి...

మెల్లగా నవ్వుకుని...ఎప్పుడూ చుట్టపు చూపులా వచ్చి తన సంసారంలో చిచ్చు పెట్టాలని చూసే కాంతం అండ్ పార్టీని... త్వరగా తిరుగు ప్రయాణం కట్టించడానికి ఈసారేమి తిక్కపని చేయాలా అని ఆలోచనలోపడ్డాడు బక్కేశ్వరుడు.





మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని
పరిచయం చేస్తున్న శీర్షిక! 20


# సాయికృష్ణ (సెల్ఫీ)


**1965**వ సంవత్సరం డిసెంబర్ 30న ఈ ప్రపంచంలోకి ఎంట్రీ లభించింది. పొన్నగంటి సాయికృష్ణ అంటే పలకడం నేర్చుకున్నాను. నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, చిన్నపదుగుపాడు స్వగ్రామం. అన్నపూర్ణ, కృష్ణమూర్తి తల్లిదండ్రులు. అన్నయ్య పేరు PV సాయిరామ్. అన్నయ్యకూడా గురుదేవులు జయదేవ్ గారి ఏకలవ్య శిష్యరికంలో 1974 నుండి కార్టూన్లు వేసేవారు. ఐతే నా చిన్నతనంలో గ్రంథాలయంకెళితే -యువ, జ్యోతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ వంటి పత్రికల్లో - ఈ చక్కిలి గింతలగీతలతో కార్టూన్‌లు నన్ను విపరీతంగా ఆవహించి -ఇహ వదల్లేదు. అప్పుడు 1984 సంవత్సరం నుండి సోదరులు సాయిరామ్, గురుత్యులు సజ్జా జయదేవ్ బాబుగారి సలహాలతో- తెలుగు కార్టూనిస్టు టీమ్ లోకి విజయ మాసపత్రిక అనే స్టేడియం ద్వారా ఈ హాస్యప్రపంచంలో చిగురించడం ప్రారంభించాను.


ఇప్పటికి 10,000 కు పైగానే కార్టూన్లు వేశాను. సంఖ్య కన్నా వాసి గల కార్టూన్లు వేయాలనే అత్యాశపరుడని. దేశ, విదేశాలలో నా కార్టూన్లు బహుమతి పొందినప్పుడు- నన్ను ఆదరించిన పాఠకులు, గురుత్యులు జయదేవ్‌గారి సలహాలు, తోటి మిత్ర కార్టూనిస్టుల సలహా, సహాయల వలనే ఆ గోల్ సాధ్య మైందని నమ్ముతాను. నా కుటుంబంలో నాసహచరణి శైలజ, కుమార్తె సాహితి నా ఆనందభాగస్వాములు. వృత్తిరీత్యా రెవిన్యూ శాఖలో 37 సంవత్సరములు పని చేసి 17 మెరిటోరియస్ అవార్డులతోపాటు, 1999లో గోల్డ్ మెడల్ అందుకుని, ఇంకా 4 సంవత్సరముల సర్వీసు మిగిలి ఉండగానే 2023లో నెల్లూరు కలెక్టరేట్‌లో తహసిల్దారుగా స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశాను. ప్రస్తుతం శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లా, ఇందుకూరుపేట నందు స్థిర పడ్డాను. కార్టూనిస్టు మిత్రులు బన్ను, దొరశ్రీ గార్లతో జాయింట్ కార్టూన్లు వేశాను. సోదరులు సాయిరామ్,కోలపల్లి సహకారం - శ్రీధర, లక్ష్మీభాస్కర్, దొరశ్రీ, కృష్ణ, రామ్‌ప్రసాద్, BVS ప్రసాద్, రవిబాబు, శ్రీనివాస్, పడాల, గురు బ్రహ్మం, రుషిశ్రీ, రామకృష్ణ మరియూ కెసీ.లలితగార్ల సహకారంతో 1987లో నెల్లూరులో పెద్ద 'కార్టూన్ షో' అంటూ రాష్ట్రస్థాయి కార్టూన్ పోటీ, ఎగ్జిబిషన్ పెట్టాము. తరువాత పలుమార్లు కార్టూన్ ఎగ్జిబిషన్ నిర్వహించాము. నేషనల్ మీడియా కవరేజ్ చేసింది. ఎవరెస్టు ఎక్కి నెల్లూరుజెండా ఎగురవేసిన అనుభూతి!


ప్రతి ఏడాది వెన్నంటి ప్రోత్సహిస్తున్న శ్రీయుతులు రమణాచారి, తనికెళ్ళ భరణి, బ్నిం, హాస్యానందం రాముగార్లకు ప్రత్యేక ధన్యవాదములు!













ఈ సెల్ఫీ - నా ముచ్చటకేం కాదు! సాక్ష్యం కోసం!!
లేపోతే... నే చేయని దొంగతనాలు కూడా.. నా లెక్కల్లో రాస్తున్నారు!






గాలిపటాలు ఎగిరే ప్రదేశం. ఇచ్చట విమానాలు ఎగురుట నిషేధము!!


బంగారం - బాగా పెరగ్గానే... నీ నగలన్నీ అమ్మేసి... మళ్ళా
బంగారం - బాగా తగ్గగానే అవే నగలు నీకు కొనేసి...!!
ఇదే.. నే స్టార్ట్ చెయ్య బోతున్న బిజినెస్! ఎలావుందేటి!!




ఆన్‌లైన్లో యూట్యూబ్-చూస్తూ- డ్రైవింగ్ నేర్చుకోవడం కష్టం బ్రదరూ!!




మన మధ్య గొడవలున్నాయని ఊరంతా
తెలియనక్కర్లేదు... సరిగా కూర్చో నేడుమ్క్!!




**ప్రైజ్' ఏదయినా 'సర్ప్రైజ్'గా వస్తేనే 'బహు'మతి! లేకపోతే ఏకపక్షంగా - మనకు మనం తెచ్చుకున్నదిగా, ఇచ్చుకున్నదిగా వుంటుంది. చిన్నప్పటినుండీ 'సర్ప్రైజ్' అనేది కలిగించే ఆనందం వేరు. డిసెంబర్ 25 క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ తాత యిచ్చాడని పిల్లలు పడుకునే తలదిండు క్రింద కానుక దాచి వుంచి, లేదా పక్కన నిశ్శబ్దంగా పెట్టేసి ఉదయం లేవడంతోనే ఆ కానుక చూసుకుని కేరింతలు కొట్టే పిల్లల్ని చూడడం పెద్దలకు మహదానందదాయకం కాదా!**

నిజానికి ఎవరికి ఏ బహుమతి ఏ సందర్భంలో ఏది ఎంపిక చేసి యివ్వాలన్నది తెలియడం కూడా ఓ గొప్ప కళ! పిల్లల దగ్గరకూ, పెద్దల దగ్గరకూ వెళ్ళేటప్పుడు వట్టి చేతులతో వెళ్ళ కూడదనేది ఒక సంప్రదాయం. అందుకే పెద్దలను దర్శించేటప్పుడు అరటిపండ్లో, యాపిల్‌పండ్లో తీసుకెళ్ళడం, పిల్లలున్న యింటికెళ్ళినప్పుడు బిస్కెట్లో, చాక్లెట్లో తీసుకెళ్ళడం కొందరు విధిగా పాటించే మంచి సంస్కారం!

ఇంటికొచ్చిన వారిని వట్టిచేతులతో సాగనంపకూడదనేదీ అలాంటి సంస్కారమే! బొట్టు పెట్టి తాంబూలంతో ఏ పండో, జాకెట్టు గుడ్డో యివ్వడం స్త్రీలు పాటించే సంస్కార కార్యమే! ఎటొచ్చీ పాపం! మొగుళ్ళకీ, మొగాళ్ళకే అలాంటి సత్కారాలు జరుగుతూండవు.

బంధువులింటికి వెళ్ళిన స్త్రీకి ఒక రవికలగుడ్డో, చీరయో కానుకగా లభించచ్చుగానీ మగవాడి ముఖాన ఓ రుమాలు గుడ్డయినా ఇవ్వరాదేమిటో! అని ఒహాయన పాపం వాపోయాడు.

పుట్టినరోజుకు బహుమతులు యివ్వడం అలాగే పెళ్లిరోజులకు అంటే వివాహ వార్షికోత్సవాలకు ఇవ్వడం సరే! పెళ్ళికో పేరంటానికో వెళ్ళినప్పుడు బహుమతులు యివ్వడం అలాగే ఏదయినా గొప్ప విజయం సాధించినప్పుడు కానుకలతో సత్కరించడం జరుగుతూంటుంది. సరే! కవులూ, రచయితలూ కార్టూనిస్టులకు పోటీలలో బహుమతులు వస్తూంటాయి. వేదిక మీద వారికి ఒక శాలువా కప్పి... జ్ఞాపిక యివ్వడం, దండించడం (అదేనండి బాబూ! దండ వేయడం) మామూలే! చెక్కముక్కా, గుడ్డ ముక్కా అన్నిటికీ యివ్వడం మామూలై పోయింది. నగదు పురస్కారాలు లభిస్తే కలిగే తృప్తివేరు!

బహుమతులు అందుకోవడం రెండు రకాలుట! మన పుట్టినరోజుకో, పెళ్ళిరోజుకో ఓ తరహా అయితే... పోటీలలో పాల్గొని, గెలిచి బహుమతులు పొందడం మరో రకం.

పండుగలకూ పబ్బాలకూ కూడా బంధు మిత్రుల మధ్య ఈ కానుకల వితరణ సాగుతూనే వుంటుంది.


ఉత్తరభారతంలో 'షగూన్' అంటూ ఓ కవరులో కొంత నగదు పెట్టి యిచ్చిపుచ్చుకోవడాలు జరుగుతూంటాయి. ఏం బహుమతి ఇవ్వాలో తెలియనప్పుడు సందర్భం ఏదయినా గిఫ్టకవర్లో కొంత సొమ్ము పెట్టి యిచ్చేయడం జరుగుతూనే వుంటుంది.

సరే పోటీలో బహుమతి అంటే ఎంత నగదో తెలుస్తుంది కానీ ఓ పుట్టిన్రోజుకో, పెళ్లిరోజుకో అందుకునే కవర్లో ఎంత సొమ్ము వుంటుందో తెలియదు కదా!

పూర్వం నూటపదార్లు, వెయ్యినూటపదార్లు అంటూ... నగదును కానుకగా యిచ్చేవారు కనీసం! ఇప్పుడు కవర్లో ఓ రెండువందల నోటయినా పెట్టందే బాగోదు కదా!

తమాషాగా ఆ మధ్య ఒకసారి ఒకరు అందుకున్న కవర్లో అసలు డబ్బులే లేవుట 'అభినందనలతో' అని ఓ కాయితం ముక్క మాత్రం వుందిట! పెద్ద గొప్పగా కవరు యిచ్చామన్న మాట మాత్రం పెట్టుకోవచ్చన్నమాట!

అసలు బహుమతిగా... ఏది ఎవరికి యివ్వడం అనేది వస్తురూపేణా, వస్త్రరూపేణా, బహుమతి సెలక్ట్ చేయడం గొప్ప విద్య. ఒకరికి బట్టలు యిద్దామనుకుంటే ఆడవారికయితే చీరె యిచ్చినా దానికి మ్యాచింగ్ జాకెట్టుముక్క యివ్వాలి. మగవారికి ఏ పంచెలచాపో...



కందువాయో పెద్దవారికయితే యివ్వచ్చు లేదా ఏ రేమాండ్స్ ప్యాంట్‌పీస్, షర్ట్‌పీస్ గిఫ్ట్‌ప్యాక్ యివ్వడం ఓ పద్ధతి. రెడీమేడ్ దుస్తులు కనుక యిద్దామంటే వాళ్ళ చొక్కా సైజు, ప్యాంట్‌సైజు తెలియాలి... లేకపోతే మనమిచ్చింది బాగా పొట్టి అవడమో లేదా బుడబుక్కలవాడిలా వదులైనది కావడమో జరుగుతూంటుంది. అలా ఏ రెడీమేడ్‌దో యివ్వదలచినపుడు వారి సహచరులకో, సన్నిహితులకో... ఫోన్ చేసి ఫలానావారి చొక్కా సైజ్ ఎంత, నడుము సైజ్ ఎంత అని వాకబు చేయడాలు చేసేవారూ వున్నారు.

వివాహ స్వర్ణోత్సవం చేసుకుంటున్న దంపతులకు ఏం కానుక యివ్వగలం... వస్తు రూపేణా? వాళ్ళకి కవర్లో డబ్బు పెట్టి యివ్వడమూ అంత బాగోదు అందుకని చాలామంది బట్టలే పెట్టేస్తుంటారు.

పిల్లలకు ఒక వయసు వచ్చేవరకూ పుట్టిన రోజులకు బొమ్మలు మీద సరదా ఎక్కువ వుంటుంది. వాళ్ళను అలరించే బొమ్మలు కొనివ్వగలగడం ఓ ప్రజ్ఞే. పెద్దపిల్లలయే కొద్దీ ఒక సైకిలో, మోటార్‌సైకిలో, కారో ఇచ్చే పెద్దల తాహతును బట్టి పిల్లలకు యిస్తూ వుండేవారూ వున్నారు. అలాగే సాహిత్యాభిలాష గలవారికి మంచి పుస్తకాలు కానుకగా యివ్వడం చాలా మంచిది. పిల్లలకు బొమ్మల పుస్తకాల నుండి కానుకలుగా యిస్తూ వారిలో పఠనాభిలాష పెంచడం మంచి బహుమతే కాగలుగుతుంది.

ఈ రోజుల్లో 'రిటర్న్‌గిఫ్ట్' సంస్కృతీ పెరిగిపోయింది. పెళ్ళిళ్ళప్పుడే కాదు... ఇతరత్రా ఫంక్షన్లు చేసుకున్నప్పుడు కూడా వచ్చినవారికి అందరికీ ఒకేలాగా ఓ పళ్ళెమో, గిన్నో, కప్పో 'థాంక్యూ' కవర్లో పెట్టి పంచి పెట్టడం జరుగుతోంది.

వచ్చిన గిఫ్ట్‌లకన్నా ఇచ్చిన రిటర్న్‌గిఫ్ట్‌లే ఎక్కువయ్యే సందర్భాలూ వుంటున్నాయిట!

అవతలివారు కనపడగానే మనం యిచ్చే చిరునవ్వే అసలు గొప్ప కానుక.

అంచేత ఆ పని చేస్తూనే ఈ మాటు మీ మిత్రులకెవరికయినా హాస్యానందం పత్రిక అందేలా మీరే చందా కట్టేసి అదే కానుకగా యిచ్చేయండి! బెస్టు! ఆల్ ద బెస్ట్!




### జెనీవా గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న చిరంజీవి భువన కృతి గాంధీ!

జెనీవాలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో హైదరాబాద్‌లోని సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులలో ప్రముఖ కార్టూనిస్టు శ్రీ ఆనంద్ గుడి కుమార్తె భువనకృతి గాంధి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వందమంది విద్యార్థులలో భువనకృతి ఎన్నికయినందుకు హాస్యానందం అభినందిస్తుంది.

ప్రపంచంలో సమస్యలను పరిష్కరించగలిగిన నాయకులను తయారు చేయడమే లక్ష్యంగా జెనీవా సమ్మిట్‌ను నిర్వహిస్తుంటారు.

## ఆనందోత్సాహాలతో కార్టూనిస్టుల కార్తిక సమ్మేళనం 2025



ప్రతియేట కార్తికమాసంలో కార్టూనిస్టు శ్రీమతి పద్మగారు 'కార్టూనిస్టుల కార్తిక సమేళనం' నిర్వహిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కార్టూనిస్టులు ఈ వేడుకలో పాల్గొంటారు.

ఈ సంవత్సరం నవంబరు,9, ఆదివారంనాడు విజయవాడ సర్ ఆర్థర్ కాటన్ హైస్కూలు ప్రాంగణంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసారు. సుమారు 35మంది కార్టూనిస్టులు, కొంతమంది కార్టూన్ ఇష్టులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పద్మగారు హాజరయిన కార్టూనిస్టులందరికి ఫ్రెండ్‌షిప్ బ్యాండులు అందజేయగా అందరూ ఒకరికొకరు కట్టుకుని ముంజేతికి ధరించారు.

తరవాత వివిధ పోటీలు నిర్వహించారు. ఒకోదానికి మూడు బహుమతులు చొప్పున అందించారు.

కార్టూనిస్టు శ్రీ ఏవీఎమ్, హాస్యానందం రాము, మల్లెతీగ ఎడిటర్ శ్రీకలిమిశ్రీ ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

'ట్రంపు కంపు' అనే అంశంతో గీసిన కార్టూన్లలోంచి మూడింటికి బహుమతులు అందజేశారు. ఇక్కడకు చేరిన కార్టూనిస్టులు అందరూ ఏదో ఒక బహుమతిని అందుకున్నారు.

మంచి రుచికరమైన విందును ఏర్పాటు చేశారు శ్రీమతి పద్మగారు.

# లోయర్ బెర్త్

పి. వి. రామశర్మ, 9490244344

**హైదరాబాద్‌కి వెళ్లడానికి ముందుగానే రిజర్వేషన్ చేసుకున్నారు కదా! మరీ గంట ముందే ఎందుకండీ స్టేషనుకీ అని నా శ్రీమతి గునుస్తున్నా... నేను సరిగ్గా ఓ అరగంట ముందే స్టేషన్‌కి చేరుకుని... నా కంపార్ట్మెంట్‌లో నా కుపేలో నా బెర్త్ దగ్గరకి వచ్చి... నా బెర్త్ చూసి తృప్తిగా ఊపిరి పీల్చుకున్నాను.**

**నా లోయర్ బెర్త్ బి2 41 లో ఎవరూ కూర్చోలేదు. అదే నేను కోరుకునేది... అందుకే ముందుగా వచ్చేసేది.**

ఎందుకంటే... మనం ట్రైన్ బయలుదేర డానికి ఓ పావుగంటో, అయిదునిమిషాలో ముందు వస్తే... లోయర్ బెర్త్ కనుక, కిటికీ దగ్గర మనం కూర్చోవాల్సినచోట ఎవరో తిష్ట వేసేయడమే కాకుండా, బెర్త్ కింద కిటికీకి దగ్గరగా తమ సామన్లు కూడా జమ చేసేసి హాయిగా సెటిల్ అయిపోయుంటారు.

మాది ఈ లోవర్ బెర్త్ అండీ అంటే... అయితే ఏమిటంట... అన్నట్టు ఓసారి ఎగా దిగా చూసి, తమ పక్కన కూర్చోమన్నట్టు ఓ మూగ సైగ చేస్తారు... అంతే తప్ప మన బెర్త్‌కి సంబంధించిన ఆ కిటికీ దగ్గరి సీట్ ఇవ్వరు. ఇక వాళ్ళతో వాదన పెట్టుకోలేము, మాన లేము... పెట్టుకుంటే ఇలా ప్రయాణం ప్రారంభం కాకముందు నుండీ వాళ్ళతో ఎడ మొహం పెడమొహంగా ఉండలేము... అలాని మన కిటికీ సీటు పోయిందే అన్న బాధ ఇక పురుగులా మెదడుని దొలిచేస్తుంటే మన శ్శాంతిగా అస్సలుకూర్చోలేము.

ఆ ఎడపెడ మొహాలూ... ఈ మనశ్శాంతి లేకపోవడాలు లేకుండాలంటే మనం రిజర్వ్ చేసుకున్న సీట్లోకి ముందుగానే వచ్చి పడడం కన్నా మంచిపని ఇంకోటి ఉండదు.

ఇప్పుడంటే నేనొక్కణ్ణే వెళ్తున్నాగానీ, ఎక్క డికైనా సాధారణంగా నేనూ నా శ్రీమతి కల్సే వెళ్తూంటాము. అదీ లోయర్ బెర్తులు వచ్చేలా ముందుగానే టిక్కెట్లు తీసుకుని వెళ్తూంటాము. అదేమంత గొప్ప ప్లాన్ అని మీరడుగుతున్నారు కదా!

గొప్ప ప్లాన్ కాదు గానీ...సీనియర్ సిటిజెన్ కోటాలో ఆన్లైన్‌లో ముందుగానే బుక్ చేసు కుంటాము. ఏ పెళ్ళిళ్ళో, తీర్థయాత్రలో అయితే ఎలానూ రెణ్ణెల్లు ముందే ప్లాన్ చేస్తారు కనుక, అలా మీరు ముందుగా సీనియర్ సిటిజెన్ కోటాలో బెర్త్ లు బుక్ చేసుకుంటారు అంతే కదా అని అంటారా! సరే! అలానే అనుకోండి. అయితే...

ఇందులో కూడా ఉన్న ఇబ్బంది ఏమి టంటే... రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌కి వెళ్ళి బుక్ చేసుకుంటే ఏమో గానీ, ఆన్లైన్ లో చేస్తే మట్టుకు, సీనియర్ సిటిజెన్ కోటాలో తక్కువ బెర్త్ లు అలాట్ అయి ఉంటాయి. అందుకని ముందుగానే బుక్ చేసుకుంటే క్షేమం.


పైగా సీనియర్ సిటిజెన్ కోటాలో ఒక రిజ ర్వేషన్‌కి ఇద్దరికే బుక్ అవుతుంది... నలుగురో ఇంకా ఎక్కువమందో కలిసి వెళ్ళినా గానీ, ఇద్దరేసి చొప్పున బుక్ చేసుకుంటూ వెళ్ళాలి. అలా చేసిన ప్రతీసారీ అందరికీ ఒకే కంపా ర్ట్మెంట్‌లో బెర్త్‌లు దొరకొచ్చు, దొరక్కపోవచ్చు.


మన ప్రయత్నంగా రిజర్వేషన్ ఛాయిస్–ప్రిఫరెడ్ కోచ్ అన్న కాలంలో ఇంతకుముందు బుక్ ఐన కోచ్ నెంబర్ వేసి ప్రయత్నించాలి. మన అదృష్టం బాగుంటే ఒకే కోచ్‌లో అందరికీ వేరువేరుచోట్ల లోయర్ బెర్త్ లు దొరుకుతాయి, లేకపోతే వేరే వేరే కోచ్‌లలో వస్తాయి... అదీ సంగతి.

ఇక ప్రస్తుతానికొస్తే...

అత్యవసర పని మీద ఈసారి నేనొక్కణ్ణే వెళ్లాల్సినపనిపడింది. లోయర్ బెర్త్‌లు సీనియర్ సిటిజెన్ కోటాలోవి అయిపోయాయి. ఉన్న బెర్తులలో లోయర్ వస్తుందన్న నమ్మకంలేదు. అలాంటప్పుడు ఇంకో కిటుకు ఉందండోయ్. మనం లోయర్ బెర్త్ ఆప్షన్ పెట్టి రిజర్వేషన్ చేసుకుంటే... సాధారణంగా అప్పర్ బెర్త్ వస్తుంది. అప్పర్ అని ముందే అనేస్తే... అదే వచ్చి చస్తుంది. అందుకని మిడిల్ బెర్త్ పెట్టు కుంటే.. మిడిల్ ఖచ్చితంగా వస్తుంది. ట్రైన్ ఎక్కాక ఎవరైనా దయతలిచి లోయర్ ఇస్తే ఇచ్చారు లేకపోయినా... మిడిల్ బెర్త్ ఎక్కడం అంత కష్టం కాదు కనుక, మన ప్రయాణం సులువుగా సాగిపోతుంది.

అయితే... రైల్వ్ ఆన్లైన్ రిజర్వేషన్‌లో ఇంకో





క్రూరమైన రహస్య పథకం ఉందని నాకను మానం. అది నేను చేసిన ఓ రెండు మూడు సార్లు చేసిన గ్రూప్ రిజర్వేషన్లలో గమనించాను. ఓసారి మేం గ్రూప్ గా ఓ పదిహేను మంది తిరుపతి వెళ్తున్న సందర్భంలో ఆరుగురు చొప్పున ఆన్లైన్ రిసెర్వేషన్లు చేశాను. అంతా మేమే కనుక కుపేలో ఆరు అంటే... అప్పర్, మిడిల్, లోవర్, చొప్పున రెండువేపులా ఎంచుకుని మూడుసెట్లుగా ఆన్లైన్‌లో రిజర్వేషన్ చేసుకుంటే వయసు ఎక్కువవారికి అప్పర్ బెర్త్, తక్కువవారికి లోయర్ బెర్త్ రావడం గమనించాను. సరే... అంతా మేమే కనుక, గుంటల్ని పైకి ఎక్కించేసి పెద్దవాళ్లం లోయర్ బెర్తుల్లో సెటిల్ అయిపోయాం.

అందుచేత ఇకపై అత్యవసర పరిస్థితిలో వెళ్లాల్సొస్తే వయసు తక్కువ చేసి బుక్ చేసుకోవాలని ఆనాడే అనుకున్నాను. చాలా ఏళ్ళు ఆ పరిస్థితి రాలేదు గానీ, ఈసారి తగిలింది. అందుచేత ఏమైతే అది అయిందని... నా వయసు డెబ్భైమూడు అయినా గానీ, ముప్పై ఏడు అని వేసి బుక్ చేసుకున్నాను. అనుకున్నట్టే.. లోయర్ బెర్త్ అలాట్ అయింది.

హుర్రే! యాహూ! ఓహో! అని మనసులో అనుకుని ఎగిరి గెంతేసినా... టీసీ వస్తే దొరికిపోతే ఎలారా బాబూ అని మనసులో బెంగగానే ఉంది... ఏమైతేనేం నేను గొప్ప నేరం, ఘోరం చేయలేదు. అంతదాకా వస్తే టీసీతో ఎలా వాదించాలో ఓ స్క్రిప్ట్ సిద్ధం చేసి అట్టే పెట్టుకున్నాను.

ఈ మధ్య టీసీలు కూడా, రోజూ ఉండే తద్దినం ఎంతకని? అని అనుకుంటున్నారేమో గానీ, వస్తూనే... ఒకటి, రెండు, మూడు, నాలుగు... ఆ వచ్చేశారు కదా అనుకుంటూ వెళ్లిపోతున్నారు. ఐడెంటిటీ కార్డ్ అడిగే పని పూర్తిగా మానేశారు... ఇక కొందరు 17, 18 బెర్తులు ఎవరండీ?... మీ పేరు అని అడిగి టిక్ పెట్టుకుపోతున్నారు. అందుచేత ఇన్ని సేఫ్టీ ఆఫర్స్‌లో నేను పాస్ అవకపోతానా అనే ధైర్యం కూడా ఉంది.

మొత్తానికి టీసీ రానే వచ్చాడు.

అందర్నీ బెర్త్ నెంబర్లతో పలకరించుకుంటూ పోతున్నాడు. నన్నూ అలానే పలకరించి వెళ్లిపోతూ, ఠక్కున ఆగాడు.

నా గుండె ఝల్లుమంది. చచ్చాం రా బాబూ అనుకుంటూ... అతని గమనించనట్టుగా నా మొబైల్‌లో తలదూర్చాను, అతన్ని ఓరకంట గమనిస్తూ! నా అదృష్టం బాగోలేదు.

“మాస్టారూ... 41 బెర్తువారు, మీ పేరు రామారావు కదా?” అనడిగాడు టీసీ.

“అవునండీ!” అన్నాను.

"మీ వయసెంతండీ?"

"డెబ్భై మూడు!"

"మరి ఇందులో ముప్ఫైఏడు అని ఉందే మిటీ!?"

"ఏమో!? తప్పు పడిందేమో సార్!"

"అబ్బే! ఇది అంతా డిజిటల్ సిస్టమ్ కదా అలా తప్పు పడే అవకాశం లేదు... మీ ఐడెం టిటీ చూపించండి."


నా ఆధార్ కార్డ్ తీసి చూపించాను.

దాన్ని, నన్నూ పరికించి చూశాడు.

నా మొహం, ఆధార్ కార్డ్‌లో మొహం దగ్గర దగ్గరగా ఒకేలా ఉన్నాయి. ఎందుకంటే ఆధార్ కార్డ్ మొహాలు ఎవరివీ అంత బాగా ఉండవు కదా!... అందుకని వెంటనే చూసి పోల్చలేక పోయినా పరిశీలనగా చూస్తే ఒకటే అని అర్థ మైంది. నేను సరైన వ్యక్తిగానే ప్రయాణం చేస్తున్నట్టు నిర్ధారణ చేసుకున్నాడు. కానీ డిజి టల్‌గా తప్పులు దొర్లే అవకాశం ఉండదు. నేనే నా వయసు తప్పుగా కొట్టి ఉంటాననే నిర్ధారణకు వచ్చి– "మీరు మీ వయసు మాత్రం తప్పుగా కొట్టిఉంటారు సార్! అవునా?" అని పోలీస్ ఆఫీసర్‌లా అడిగాడు, నవ్వుతూనే.


హమ్మయ్య! ఇతను నవ్వుతున్నాడు కనుక, మనకి ఏం ప్రమాదం అంటే పెనాల్టీ ఉండదు అని నిర్ధారణకు వచ్చాను.

అప్పటికే నా కుపేలో ఉన్న తోటి ప్రయాణి కుల్లో ఒకాయన తప్ప మిగతా వాళ్ళు వాళ్ళ చేతిలోని మొబైళ్లలో బుర్ర దూర్చుకుని ఈ




లోకంలో లేరు... ఈ మొబైళ్ళు వచ్చాక, మంచికో చెడుకో గానీ, ఎవరికీ ఎవరితోనూ సంబంధాలుండడం లేదు. సరే!... నా వరకు ఎందుకైనా మంచిది, ఇంక ఈ విషయం నలు గురిలో నలగడం ఇష్టంలేక, నేను నా సీట్లోంచి లేచి... టీసీ దగ్గరకువెళ్ళి, మెల్లగా అసలు విషయం చెప్పాను.

"మీరూహించింది నిజమే సార్! ఉన్న విషయం చెప్తే మంచిదని మీకు చెప్తున్నాను. ఆ పై మీ ఇష్టం. అదేం దురదృష్టమో గానీ... ఈ ఆన్లైన్ రిజర్వేషన్లలో అరవై ఏళ్ళు పైబడ్డ వారికి అప్పర్ బెర్తులు, చిన్న వయసు వారికి లోయర్ బెర్త్‌లు వస్తూంటాయి. మీరు రైల్వే వాళ్ళు కనుక మీకీ బాధలు తెలీకపోవచ్చు...




అందుకని నేనే నా వయసు డెబ్భైమూడుని తిరగేసి ముప్ఫైఏడుగా వేశాను. నేనూహించి నట్టే నాకు లోయర్ బెర్త్ వచ్చింది... ఇక సీనియర్ సిటిజెన్ కోటాలో కన్సెషన్ ఎలానూ లేదు. డెబ్భైమూడు అయినా... ముప్ఫైఏడు అయినా అదే డబ్బులు కట్టాలి. నేను ముప్ఫై ఏడు వెయ్యడం ద్వారా కన్సెషన్ పోతుందేమో నన్న భయంకూడా లేదు. పైగా లోయర్ బెర్త్ ఖాయం. అందుకని ఈ పని చేశాను. నేను జెన్యూన్ ప్రయాణీకుడినే కనుక, రైల్వేవారికి జరిగిన నష్టం, మోసం ఇందులో ఏమీ లేదు. అదీ విషయం!"

ఈ కొత్త లాజిక్‌కి ఏమానాలో తెలీక, నేను చేసింది, చెప్పింది చట్టప్రకారం మోసమో, కాదో తేల్చుకోలేక, అయోమయానికి గురై, కాసేపు బుర్ర గోక్కుని...

"ఏది ఏమైనా మీరలా చెయ్యడం తప్పే కదా సార్! దీనికి పెనాల్టీ కట్టాల్సుంటుంది మరి!" అన్నాడు రహస్యంగా.

ఆ రహస్యగొంతులో భావం అర్థమై... నా జేబులో చెయ్యిపెట్టి... తీసి ఆ చేతిని అతని చేతిలో పెట్టి గుప్పెట మూసాను.

సంతృప్తిగా తలాడించి, అక్కడనుండి జారుకున్నాడు ఆయన. మొత్తంగా నేను చేసింది, ఆ టీసీ చేసింది తప్పో, మోసమో నాకు అర్థం కాలేదు. మరి అలా చేస్తే గానీ లోయర్ బెర్త్ ఇవ్వని రైల్వే శాఖవారి సాఫ్ట్‌వేర్ తత్వం కూడా అర్థం కాలేదు.

# రోగం నాకు... వైద్యం నీకు

పద్మ పైడిమర్రి- 7675045608

**"ప్రశాంతీ!... రేపు డాక్టర్ దగ్గరకు వెడదాం. ఎలా అయిపోయావో!" అన్నాడు భార్య కేసి చూస్తూ శరత్.**

**"అవునండీ!... పేరులోని ప్రశాంతత జీవితంలో లేకుండా పోయింది. నీరసంగా ఉంటోంది. కంటి నిండా నిద్రపోయి ఎన్ని రోజులు అయిపోయిందో..." అంది.**

✦ ✦ ✦

"ఏమైందీ!... ఏంటీ సమస్య!" అన్నారు ప్రశాంతి కేసి చూస్తూ డాక్టర్ సూర్యా.

"రాత్రి నిద్రపోవాలంటే చాలు భయమేస్తోంది. ఇలా కళ్ళు మూస్తానో లేదో... పెద్ద శబ్దంతో సుడిగాలి ఒక్కసారిగా పైకి తీసుకెళ్లి కింద పడేసినట్టు, రెండు రైళ్ళు అతి వేగంతో గుద్దేసుకున్నట్టు, జోరీగలు నాచెవిలో చేరి నన్ను ఉక్కిరి బిక్కిరి చేసినట్టు... ఒకటే పిచ్చి పిచ్చి కలలు." అని ఆగింది ప్రశాంతి.

"ఇలా ఎప్పటి నుంచి అనిపిస్తోంది మీకు?" అని అడిగారు ప్రశాంతిని డాక్టర్.

"చాలా రోజులు నుంచీ ఇలాంటి కలలు వస్తున్నాయి. ఈ మధ్యన మరీ ఎక్కువ అవ్వడంతో రాత్రి నిద్రలేక పగలు చాలా ఇబ్బందిగా వుంటోంది." అంది ప్రశాంతి.

"పగలు పడుకున్నప్పుడు బానే వుంటోందిట! రాత్రి నిద్రలోనే ఇలా భయపడుతోంది డాక్టర్." అన్నాడు శరత్ భార్యని చూస్తూ.

"మీరు నిద్రపోయేముందు ఏమైనా దెయ్యం సినిమాలు చూస్తారా!" అడిగాడు డాక్టర్.

"అయ్యో!... అలాంటివి ఏమీ అలవాటు లేవండీ. హాయిగా హనుమాన్ చాలీసా చదువుకుని పడుకుంటా." అంది ప్రశాంతి.

"మీకు ఏమీ ఇలాంటి కలలు రావడం లేదా!" అన్నాడు డాక్టర్ శరత్ కేసి చూస్తూ.

"నాకు ఇలాంటి సమస్యలు ఏవీ లేవండి... ఒక్కసారి కడుపునిండా అన్నం తిని మంచం ఎక్కానంటే మరి అంతేఁ కుంభకర్ణుడు పూనేస్తాడు." అన్నాడు శరత్ నవ్వుతో.

"నిన్న రాత్రి మరీ విచిత్రమైన కల డాక్టర్! రెండు పిల్లులు విపరీతంగా దెబ్బలాడేసుకోవడం మొదలు పెట్టాయి. అకస్మాత్తుగా ఆపేసేవి. మళ్ళీ మొదలు పెట్టేవి, ఆపేవి... తెల్లవార్లూ ఇదే గోల." అంది ప్రశాంతి భయంగా.

"మాఅమ్మ పిల్లులు కలలోకి రాకూడదు. ఏదో అశుభం అని పొద్దున్న నుంచీ ఒకటే గొడవ. ప్రశాంతి ఆరోగ్యానికి ఏమీ ఇబ్బంది లేదు కదా డాక్టర్!'' అన్నాడు శరత్ కంగారుగా.

" మీఅలవాట్లు ఏమిటీ! వాకింగ్, యోగా, లాంటివి ఏమైనా చేస్తారా!" అని అడిగాడు శరత్ కేసి చూస్తూ డాక్టర్.

"నేనా! ఏమీ చెయ్యను... అయినా నా గురించి ఎందుకు డాక్టర్." అన్నాడు శరత్ కొంచం విసుగ్గా.

"ఈటెస్టులు చేయించుకురండి." అంటూ ప్రిస్క్రిప్షన్ ప్రశాంతి చేతిలో పెట్టాడు డాక్టర్.

"ఏవండీ! టెస్టులు మీకు రాసారేంటీ!..." అంది ప్రశాంతి ప్రిస్క్రిప్షన్‌లోకి చూస్తూ.

"అదేంటీ! రోగం నీకైతే పరీక్షలు నాకేంటీ! నడు అడుగుదాం!" అంటూ కోపంగా లోపలకు వెళ్ళాడు శరత్.


"నాకు ఎందుకూ టెస్టులు?..." అన్నాడు శరత్ డాక్టర్ కేసి అయోమయంగా చూస్తూ.

"కూర్చోండి చెబుతా" అంటూ! సమస్య నీది కాదమ్మా! మీ ఆయనది... నీకు ఏమి రోగం లేదు. నీకు వచ్చేవి కలలు కాదు. ఆ శబ్దాలు అన్నీ మీ ఆయన పెట్టే గురక నుంచీ పుడుతున్నవే! వాటివల్ల నీకు నిద్రలేక నీరస పడ్డావు." అన్నాడు నవ్వుతో డాక్టర్.

"నిజంగానా!" అన్నాడు శరత్ నమ్మలేనట్టు.

"మీరు రాత్రిళ్ళు కొంచం తిండి తగ్గించండి... పొద్దున్నే బ్రీతింగ్ వ్యాయామం చెయ్యండి. నెమ్మదిగా మీ ఆవిడకి కలలు తగ్గి ఆరోగ్యం కుదుట పడుతుంది." అన్నాడు డాక్టర్ నవ్వుతో.

"రోగం నాకు వైద్యం మీకు అన్నమాట." అంది ప్రశాంతమైన నవ్వుతో ప్రశాంతి.



# మందుకి విరుగుడు

పి.ఎల్.ఎన్. మంగారత్నం- 9701426788

**వాళ్ళు నలుగురూ స్నేహితులు... వేంకటపతి, శివాంజనేయులు, చిన అప్పారావూ, భూపతిలు. చిన్నప్పటి నుంచీ నా అంటే కాదు. కాలక్రమంలో పరిచయం అయిన మందు బాబులు. సాయంత్రం అయితే చాలు దగ్గరలో ఉన్న వైన్‌షాప్‌లో కలుసుకోవాల్సిందే.**

ఎవ్వరికీ చదువు పెద్దగా అబ్బకపోయినా బ్రతుకుతెరువు ఇబ్బంది లేదు అనుకున్నా... పెరిగే సంసారాలకి అనుగుణంగా వీళ్ళ సంపాదనలు పెరగకపోవడం... ఇంట్లో గొడవలకు దారితీస్తుంది.

వేంకటపతి భార్య అయితే... "ముగ్గురు పిల్లలతో ఈ సంసారం ఈదడం నా వల్లకాదు. ఎనిమిదవ తరగతిలోకి వచ్చిన పెద్దపిల్లాడికి 'ఫీజు' కట్టాలని చెప్పి అప్పుడే నాలుగురోజులు అయ్యింది...నువ్వేమో! ఈ రోజూ రేపూ అంటున్నావు... మంచి స్కూలు కదా అని... దాన్లో చేర్చాం. పెద్ద పిల్లాడి సంగతే ఇలా ఉంటే... మిగిలిన వాళ్ళ మాటేమిటి?... రోజూ 'మందు' లేనిదే ఇంట్లోకి అడుగు పెట్టవు... ఇంకా ఎన్నాళ్ళు ఓపిక పట్టాలి మారతావని...

...ఇలా అయితే, పిల్లల్ని తీసుకుని మా పుట్టింటికి పోయి, అక్కడే ఉండి పోతాను!" అంటూ గట్టి వార్నింగే ఇచ్చింది.

ఆమె అన్నది అంటే... అది జరిగి తీరుతుందన్న నమ్మకం అతనికి.

ఒకసారి అలాగే జరిగింది కూడా.

బ్రతిమాలి తీసుకు రావడానికి తల ప్రాణం తోకకి వచ్చింది. అందుకే, దిగులుగా ఉన్నాడు.

విషయం తెలుసుకుని... మిగిలిన వాళ్ళు ముగ్గురూ కూడా అలానే ఉన్నారు.

కారణం... వాళ్ళ భార్యలు కూడా గత కొద్ది రోజులుగా అలాంటి అల్టిమేటంలే ఇస్తున్నారు, కాబట్టి! అందుకే, దిగులు పట్టుకుంది వాళ్ళకి.

పెళ్ళాలు దగ్గర లేకపోతే... జీవన చక్రం సజావుగా సాగదు. వాళ్ళను బ్రతిమాలుకుని దారిలోకి తెచ్చుకోవడం అనేది అంత తేలికైన పని కాదు.

చివరికి వాళ్ళలో వాళ్ళే...

"పోనీ... ఈ త్రాగుడు మానేస్తేనో!" అన్న అభిప్రాయానికి వచ్చేసారు అప్పటికప్పుడు.

అలా అనుకోవడంతో... వాళ్ళ మనసులు తేలిక పడి, ముఖాలు వికసించాయి.

ఈ మత్తు అనే బానిస సంకెళ్ళ నుంచి... బయట పడాలి అన్న నిశ్చయం వాళ్ళలో అంతలోనే బలపడింది.

అప్పుడు...

"నంద్యాల జిల్లా పాణ్యం దగ్గర ఓ చెంచు కాలనీలో, సుంకులా పరమేశ్వరి అమ్మవారి ఆలయం ఉంటుందట. అక్కడే ఎవరో మందు మానెయ్యడానికి 'నాటు మందు' ఇస్తారంట. మా వెనుక వీధిలో మొన్ననే ఒకామె భర్తను తీసుకుని వెళ్లి ఇప్పించిందట...దారిలోకి వచ్చాడట. అప్పటి నుండీ మా ఆవిడ ఒకటే పోరుతుంది..." చెప్పాడు చిన అప్పారావు.

"ఆ పాణ్యం ఇక్కడుందా!?... నూట యాభై కిలోమీటర్ల దూరం మనకి!" ముఖం వేల్లాడేసాడు శివాంజనేయులు.

"అది ఎంత దూరం అయితే... ఏమిటీ? మన ఒంగోలు నుంచి సాయంత్రం బయలుదేరే పాసింజరు రైలు ఎక్కితే, తెల్లవారేసరికి అక్కడ దిగిపోవచ్చుట. అక్కడ నుండి గుడికి వెళ్లి, మన దీక్ష ప్రారంభించి... సంకల్పం నెరవేర్చుకోవచ్చు!" చెప్పాడు చిన అప్పారావు.

ఆ మాటకు అందరూ అంగీకరించారు.

ఇలా అయినా తమ జీవితాల్లో మార్పులు వచ్చి సంసారాలు సజావుగా సాగుతాయని నిర్ణయించుకున్నారు... ఆ బార్లో, చివరి పెగ్గు బిగించుతూ.

✦✦✦

అనుకున్నట్లుగానే...

ఒకరోజు తరువాత... ఆ తెల్లవారుజామునే రైలు దిగేశారు వాళ్ళు.

రైల్వే స్టేషను బయటకి వచ్చారు.


అంతా కొత్త ప్రదేశం.


అంతా చీకటి, పైన నక్షత్రాలు మిలమిలా మెరుస్తూనే ఉన్నాయి.

ఇంకా తూర్పు వెలుగులు విచ్చుకోలేదు.

పక్షుల కిలకిలారవాలు లేవు. కనీసం కోళ్ళు కూస్తున్న జాడ అలికిడి గానీ లేదు.

అయితే, వాళ్ళు ఆశ్చర్యపోయేలా స్టేషను ఎదురుగా...






ఓ బెల్టు షాపు లైట్ల వెలుగులో కళకళలాడి పోతూవుంది.

అప్పుడు కూడా జనాలు బాగానే ఉన్నారు అక్కడ.

అందరూ ముఖముఖాలు చూసుకున్నారు.

ముఖాలు వెలిగినయ్యి.

అనుకోని అవకాశం.

గుటకలు మింగారు... పెదాలు తడుపు కున్నారు.

"చివరాఖరుగా ఒకసారి లోపలికి పోయి వస్తేనో!" అనుకున్నారు ఊకుమ్మడిగా.

"అలాగే అన్నట్లు వాళ్ళలో వాళ్ళే తలా డించుకుంటూ వెళ్లి... ఫుల్లుగా గటగటా లాగిం చేసారు.

వాళ్ళలో వేంకటపతి, శివాంజనేయులు, చిన అప్పారావులు బాగానే ఉన్నా...

భూపతికి మాత్రం మత్తు ఆవహించింది.

నడవలేనంటూ షాపు బయటే చతికిల బడ్డాడు.

ఎంత లేపినా లేవలేదు.

'ఇలా అయితే, గుడికి ఎప్పటికి చేరు కుంటాం?' అనుకుంటుండగా...

అప్పుడే...

చెత్త ఏరుకునే 'ఓబులేసు తాత' తన తోపుడు బండితో అటుగా వచ్చాడు. ఆ సమ యంలో అయితే, ఆట్టే శ్రమ పడకుండా ఖాళీ బాటిల్సు దొరుకుతాయని.

పని చూసుకుని మరో బెల్టు షాపు వైపు వెళ్లబోతుంటే...

ఆపద్బాంధవుడిలా కనిపించిన ఆ తాతకి విషయం అంతా చెప్పి...

'కాస్త సాయం చెయ్యమని'... అడిగారు వాళ్ళు.

"అలాగే, బాబూ! ఏదైతేనేం బేరమే కదా?" అనుకుంటూ... వారు ఇచ్చిన నోట్లు అందు కుంటూ... తన బండి మీద, ఆ గొనె సంచు లకు ప్రక్కగా కాస్త స్థలం చేసి పడుకో బెట్టాడు భూపతిని.

మిగిలిన వాళ్ళు, వాళ్ళ బండిని అనుస రించగా... మత్తులో సోలుతూనే అమ్మవారి గుడి వైపుగా సాగుతుంది వాళ్ళ ప్రయాణం మందుకి 'విరుగుడు మందు' కోసం!






**ఈ నెల రచయితలు: ✦ డా. వాసంతి కొల్లూరు (మైనా విశ్వకర్మ) ✦ శ్రీకాంత్ అవధానుల**

### పదకొండవ సీన్– డా. వాసంతి కొల్లూరు (మైనా విశ్వకర్మ)

(గత సంచిక తరువాయి)

**అంతే! మరుక్షణం సోఫాలు ఓమూలకి... టేబుల్, టీపాయ్, టీవీస్టాండ్ లాంటివి మరో మూలకి చేరిపోయాయి...**

**కాంతం గుడికి వెళ్ళడంతో ఇంటిని ఏం చేసినా వాళ్ళని ఆపేవాళ్ళే లేకపోయారు.**

**"సుయోధన్‌రావుగారూ! ఇప్పుడు నేనొక సన్నివేశం చెప్తాను. అదెలా నటించాలో మీరు వాళ్ళకి నటించి చూపించండి... డైలాగులు ప్రస్తుతం డమ్మీగా మీరేవైనా వాడుకోవచ్చు. ఇప్పుడు సన్నివేశం పార్కులో ప్రతిభ ఎదురు చూడటం... బావైన మహేష్ అక్కడికి వెళ్ళడం..." ఎంతో ముచ్చటపడి కొనుక్కున్నాడన్న కనికరం కూడా లేకుండా... అప్పుడెప్పుడో వాళ్ళావిడ స్టోర్ రూంలో పడేసిన డైరెక్టర్లు వాడే కుర్చీ తెచ్చుకుని కూర్చుంటూ వివరించాడు శేషాచలం.**

ఇంతలో ఏకనాథం చేతిని ఫ్రేమ్‌లా పెట్టగానే ప్రతిభ ఇంట్లోనే ఓ మూలున్న ఇండోర్ ప్లాంట్ పక్కన చతికిలపడింది.

మహేష్ షాట్లోకి ఎంటరవ్వడానికి వీలుగా ఏకనాథం పక్కన నిలబడ్డాడు.

'బావా' అన్నమాట వినగానే సుయోధన రావుకి ఎక్కడ లేని పూనకం వచ్చేసింది.

శేషాచలం యాక్షన్ అనగానే...

"చూడమ్మాయ్!... మీ బావ కనబడగానే నువ్వు వెంఠనే లేచి– 'బావా...ఎపుడు వచ్చితీవు? ఏమితెచ్చితీవువూవూవూ...వూ... వువూ వువూవూ...ఆ... ఆ...ఆ..." అని అడగాలి ఊపిరి పీల్చుకుంటూ ఆయాసంగా అన్నాడు.

డొక్కలో కోడికత్తులు దిగినట్టు అందరూ అంతెత్తున ఎగిరిపడ్డారు సుయోధనరావ్ ఆలాపనకి. శేషాచలమే కాస్తంత ముందుతేరుకుని పక్కనే ఎగిరిపడ్డ కళ్ళజోడు తీసిపెట్టుకుంటూ కోపంగా చూసాడు.

"ఎలా ఉంది మన యాక్టింగ్?!" అడుగుతూనే సుయోధనరావ్ అందరివైపూ చూసి ఏదో ఆస్కార్ విజేతలా ముఖం పెట్టాడు.

"మీ బొందలా ఉంది రావు గారూ!.. ఇలా రాగాలు తీస్తే థియేటర్లలో ఒక్కడుండదు సరిగదా టైమంతా ఆలాపనలకే సరిపోతుంది. చివరికి నేను రైళ్ళల్లో గీతాలాపన చేసుకుని బతకాలి...డైలాగ్ షార్పుగా షార్టుగా ఉండాలి.

> **ఫ్లాష్‌బ్యాక్**
> శేషాచలం పదవీ విరమణ చేశాక, వచ్చిన డబ్బులలో మిగిలిన ఓ లక్ష రూపాయతో తన చుట్టూ ఉన్న వాళ్ళని వాడుకుని ఒక చిన్న ఓటీటీ సినిమా తియ్యాలన్న ఉద్దేశంతో పరిచయస్థులను వాడుకునే క్రమంలో...

టేక్ నంబర్ టూ...రెడీ, లైట్స్ ఆన్! రోలింగ్ కెమెరా! యాక్షన్!" అరిచాడు శేషాచలం.

అపార్ట్మెంట్లో టప్పున కరెంట్ పోయింది.

"ఫ్యూజు పోయినట్టుంది..." ఏకనాథం పక్కనే ఉన్న కెమెరా బ్యాగుని ఒక్కకాలితో దగ్గరకి లాక్కుంటూ అన్నాడు. అదంటే అతనికి ప్రాణం, చీకట్లో ఎవరన్నా తన్నేస్తారేమోనని భయం.

"మన సుయోధనుడి దెబ్బకి ఫ్యూజులేంటి, ఏకంగా ట్రాన్స్ఫార్మర్ ఎగిరిపోయినా ఆశ్చర్యం లేదు." శేషాచలం రుసరుసలాడుతూ ఉండగానే కరెంట్ వచ్చింది.

వెంటనే సుయోధనరావ్ ఇద్దరి పాత్రలకీ తనే డైలాగులు చెప్పడం మొదలెట్టాడు.

ప్ర– ఎప్పుడు?

మ – ఇప్పుడే!

ప్ర– సినిమాకీ...?

మ– మా అమ్మ.

ప్ర – అప్పుడు నన్నెందుకు...?

మ– ప్రేమ...

ప్ర– అదే...ఏ...ఎందుకని?!

"ఇంత షార్ట్ చాలా?" సుయోధనరావ్ పళ్ళు కొరుకుతూ అడిగాడు.

"అప్పుడిది మూకీ సినిమాకి ఎక్కువ ఫీచర్ ఫిల్ముకి తక్కువా అవుతుంది. బోయపాటిలా బ్లోఅవుట్లుండకూడదు... మణిరత్నం మెత్తని కత్తిలా ఉండకూడదు... మధ్యేమార్గంగా ఉండాలి!"

"అసలు బ్యాగ్రౌండ్లో హార్మోనియమ్ లేకలా సప్పగా అనిపించింది గానీ అదే మా మస్తాన్ గాడి హార్మోనియం పడుంటే స్టేజీ అదిరిపోయి ఆడిటోరియం అల్లల్లాడిపోయేది...చనువుకొద్దీ అడుగుతున్నా... మా హార్మోనియం మస్తాన్ గాణ్ణి పిలిపించమంటారేంటీ? ప్రోగ్రాములూ లేక సైకిళ్ళు తొక్కేవాళ్ళూ లేక ఖాళీగా ఉంటున్నాడు."

"ఇంకోసారి హార్మోనియం అన్నారంటే బర్మా నుంచి టైటానియం కత్తి తెప్పించి పొడిచేస్తాను." శేషాచలం కస్సున లేచాడు.

కాసేపటికే గుడి కెళ్ళిన కాంతం వచ్చింది.


"ఏమిటీ! నేను ఒక గంట ఇంట్లో లేకపోయేసరికి ఇంటిని ఇలా కిష్కింధకాండ చేసేసారు?" ఇల్లంతా గమనిస్తూ రుసరుసలాడింది.

"కిష్కిందా కాండా! ఎంత మాటన్నావ్ కాంతం! కొన్ని నెలల తర్వాత ఆస్కార్ అవార్డు అందుకోబోయే ఒక గొప్ప డైరెకర్ స్టూడియో ఇది!" ఆవేశంగా అన్నాడు శేషాచలం.

"నా మొహంలా ఉంది!...అసలా డొక్కు కుర్చీని మళ్ళా స్టోర్ రూము నుండి తెచ్చి ఇక్కడెందుకు పెట్టారు? పాత వస్తువులు అమ్మే షాపు నుండి కొనుక్కొచ్చింది చాలక దానిదో కాలు విరిగిపోతే మరో పాత కుర్చీ కాలు అతికారు. యింకా నయం మీరు కూర్చోగానే ధామ్మని పడిపోలేదు."

"నా డైరెక్టర్ కుర్చీని అంత మాట అనకే కాంతం!... పోనీ నేనా కుర్చీలో కూర్చోను. అది అక్కడ అలా ఉండనీ!"

"ఏమిటో! మనవాడు ఆ దేశం కాని దేశంలోకి వెళ్లిపోవడం వల్ల



"సర్లే కానీయండి... ఏదో చనువుకొద్దీ చెప్పాం. ఎంతైనా రైటర్ కం డైరెక్టర్ కం ప్రొడ్యూసరు. మీమాట కాదనెలాగంటాం." సుయోధనరావ్ కినుగ్గా అన్నాడు.

అందరూ ఇళ్ళకి బయల్దేరుతుంటే అడిగాడు ఏకనాధం...

"సైకిళ్ళు తొక్కే వాళ్ళు లేకపోతే ఖాళీగా ఉండటం ఏంటి? నాకర్థం కాలేదు."

"ఓ అదా? చనువుకొద్దీ అడిగారు కాబట్టి చెప్తున్నా... మావోడిది సైకిళ్ళకి పంచర్లేసే షాపులే." సుయోధనరావ్ నవ్వుతూ చెప్పాడు.

ఇల్లంతా నిశ్శబ్దంగా మారిపోవడంతో... శేషాచలం ఒక్కసారిగా నిట్టూర్చాడు.

మీరిలా సినిమాలు అంటూ, నేనిలా గుళ్ళు అంటూ తిరుగుతున్నాం. వాళ్ళే ఇక్కడ ఉంటే హాయిగా మనుమలతో ఆడుకొనే వాళ్ళం కాదూ?" అంటూ ఎడం చేత్తో కళ్ళు తుడుచుకుంది కాంతం.

"పిల్లలు నీ ఫోనుకేమైనా ఫోన్ చేసారా?" అడిగాడు.

"లేదు! ఈ ఆదివారం అన్నా ఫోన్ చేస్తారనుకున్నాను!"

"రెక్కలొచ్చిన పక్షులు గూళ్ళొదలడం సహజం కదా!" శేషాచలం ఓదార్పుగా కాంతం అరచేతిని పట్టుకున్నాడు.

"నిజమే ఐనా మరీ కంటికి కనబడనంత దూరం పోవలిసిన అవసరం లేదనుకుంటాను...ఇప్పుడు బాధపడి ప్రయోజనం ఏవుంది...ఓ తరం మొత్తాన్ని అలా తయారు చేసింది మన లాంటి తల్లిదండ్రులే..."

కాంతం కళ్ళు తుడు చుకొని వంటగదిలో నడిచింది.

ఎప్పటిలాగే ఆ వారాంతం కూడా చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల నుంచి ఫోన్ కాల్స్ ఎదురుచూసారు. కొందరికి ఊరట దక్కింది.. మరికొందరికి బాధ మిగిలింది, వాళ్ళల్లో సుయోధనరావ్, ఏకనాథం కూడా ఉన్నారు.


ఆ రాత్రి కాంతం నిద్రపోయే ముందు శేషా చలంతో అంది–

"నన్ను ఓదారుస్తున్నారే గానీ మీ బాధ నాకు తెలీదనుకుంటున్నారా? మీరు ఒంటరితనం పోగొట్టుకోడానికి ఇలా ప్రయత్నిస్తున్నారని నాకు తెలుసు.. ఎలాగూ నాది మహేష్ తల్లి పాత్ర కాబట్టి... మీరే నాకు జోడీగా ఉంటే బాగుంటుంది... కావాలంటే బ్యాంకులో ఉన్న డబ్బులు కూడా వాడుకోండి సినిమాకి... సిని మాలో ఇప్పుడు నేను కూడా ఉన్నానాయె... సినిమా రిచ్చుగా ఉండాలి !" చివర్లో కొంటెగా నవ్వేస్తూ అంది.

హుర్రే!...అని అరవబోయి తమాయించు కుని కాంతాన్ని ప్రేమగా దగ్గరికి లాక్కున్నాడు శేషాచలం.

## పండెండవ సీన్–
## శ్రీకాంత్ అవధానుల

గుండెల మీద తల ఆనించి పడుకున్న... కాంతం శ్వాస వెచ్చగా తగులుతూ ఉంటే, కొంచెం జరిగి కాంతం తలని దిండు మీదకు





మార్చి, రెండుచేతులూ తల కింద పెట్టుకుని తిరగనా, వద్దా అని తిరుగుతున్న ఫాన్ వైపు చూస్తూ...

'ఏ మాటకామాట, ఒకటా రెండా, నలభై ఏళ్ల వివాహ జీవనంలో, ఎన్ని ఇబ్బందులొ చ్చినా వెన్నంటే నిలబడి కొన్నిసార్లు మౌనంగా, కొన్నిసార్లు సాధిస్తూ ఆసరాగా నిలబడిందే కానీ... ఎన్నడూ ఒకరి దగ్గర తలదించుకునే పరిస్థితి రానివ్వలేదు' కాంతం!

'ఇంకొకరి భార్యగా నటించ(లే)ను' అని సున్నితంగా చెప్తూనే, 'నేనున్నాను!' అనే భరోసా కూడా ఇచ్చేసింది.

తలతిప్పి చూసిన శేషాచలానికి... కాంతం గురక మొదటిసారి చెవులకు ఇంపుగా తోచింది.




ఎప్పుడు నిద్రలోకి జారుకున్నాడో గానీ, హడావుడిగా కాంతం ఎవరితోనో మాట్లాడేస్తూ ఉంటే, అప్పుడే తెల్లారిందా అనుకుంటూ బాల్కనీలోకి వచ్చి కిందకి చూసాడు.

లారీలో ఇంటి సామాను దింపుతున్నారు. ఫైవ్ నాట్ ఫోర్ కొన్న వాళ్ళు వచ్చారని అర్థం అయింది.

లారీ లోంచి దింపుతున్న కాషియో కీబోర్డ్, తబలా మీద శేషాచలం కన్ను పడింది.

చప్పున రెడీ అయిపోయి, గబుక్కున కాఫీ గొంతులో పోసేసుకుని, వర్క్‌షాపు రెండో క్లాసు మనసులో మెదులుతూ ఉండగా... మెట్లు దిగుతూ పైకి చూస్తే, మెట్లు దిగుతూ ఓ వ్యక్తి కనపడ్డాడు. కళ్ళజోడు సరిచేసుకుంటూ కాస్త పరిశీలనగా చూసాడు, ఎక్కడో చూసిన ముఖంలానే ఉంది... కానీ గుర్తు రావట్లేదు అనుకుంటూ మెట్లు దిగబోతూ ఉంటే...

"శేషూ!" అని వినపడింది.

గొంతు వినగానే ఎవరా అన్నది తట్టింది!

"బైరావీ! అరె నువ్వట్రా, ఎంతలా మారి పోయావ్?"

ఆనందంతో వెళ్లి కావలించుకొన్నాడు.

"చాల్లేరా! నువ్వేం మారావని? కాస్త జుత్తు నెరిసింది అంతేగా!" కారు స్టార్ట్ చేసినప్పుడు వచ్చే సౌండుతో నవ్వాడు బైరావి.

బైరా విశ్వనాథం, శేషాచలం డిగ్రీ ఫ్రెండు.

"అయితే ఫైవ్ నాట్ ఫోర్ నువ్వే కొన్నావన్న మాట!"

"ఆ! నేనే కొన్నాను!"

"అవునూ! కీబోర్డ్ ఎవరు ప్లే చేస్తారు?" ఆగలేక అడిగేసాడు.

"కీబోర్డు, తబలా రెండూ నేనే వాయిస్తాను, నేను నేర్చుకున్నాను... పిల్లలకు నేర్పిస్తూ ఉంటాను."

"అప్పట్లో... బల్లలు తలుపుల మీద వేసే దరువు చివరికి తబలా మీద చేరిందనమాట."

"నీకు గుర్తుందా!... నువ్వు. నేను కలిసి మిమిక్రీ చేస్తూ 'తాళికట్టు శుభవేళ' ... పాటని స్టేజి మీద పెర్ఫామ్ చేసాం."

"అదెలా మర్చిపోతాను? కాంతాన్ని నాకు దగ్గర చేసింది ఆ ప్రోగ్రామేగా!" కన్ను గీటాడు.


"పిల్లలెంత మంది? ఏం చేస్తున్నారు? మళ్ళీ ఇన్నాళ్ళకు కలవడం చాలా చాలా హ్యాపీగా ఉంది బైరావీ!" చాలా ఏళ్ళ తర్వాత కలిసినా, చనువుగా పిలిచానన్న సంశయంతో ఓసారి కళ్ళలోకి చూస్తూ అన్నాడు.

అతడు మామూలుగానే ఉన్నాడు.

"పెద్దోడు ఏదో బిజినెస్ అంటూ దేశం అంతా తిరుగుతూ ఉంటాడు, వాడికో కొడుకు. రెండోవాడికి చదువు ఒంటబట్టలేదు, సరోజ వాళ్ళ తమ్ముడిని బతిమాలి వాళ్ళ కూతురిని కోడలుగా చేసుకున్నాం... మేం నలుగురం కలిసే ఉంటాం. పెద్దోడు పండక్కి, పబ్బానికి వచ్చి పోతూ ఉంటాడు. మరి నీ సంగతి?"

"ఇహ ఇక్కడే ఉంటావుగా! అన్నీ చెప్తాలే..." అంటూ దిగబోతూ ఉంటే ఇద్దరు సన్ననివాళ్ళు ఒక ట్రంకుపెట్టె తలో చెవి పట్టుకుని మెట్లు ఎక్కుతూ నవ్వుకుంటూ ఎదురయ్యారు...

"ఎవరబ్బా?" అనుకుంటూ ఉంటే..




"వీళ్ళే చిన్నోడు బాబీ, భార్య బబ్లూ, శేషూ!" చెప్పాడు బైరావి.

"నమస్తే అంకుల్!" అంటూ... ఇద్దరూ ఆ ట్రంకు పెట్టె వదిలేసి దండం పెట్టేసారు.

నమస్కారం అనే లోపే పెట్టె "ఢాం!" అని నేల మీద పడిపోయింది.

ఒక్క గెంతు గెంతి... దెబ్బ తగలకుండా తప్పించుకున్నాడు బాబీ.

పెట్టె కిందపడిన శబ్దానికి శేషాచలం గుండె ఒక్కసారి లయ తప్పగా తన గుండె కొట్టు కొంటుందో లేదోనని అనుమానం వచ్చి... గుండె మీద చెయ్యి వేసుకుచూసుకున్నాడు.

పెట్టెపడిన శబ్దానికి అక్కడికి బిల్డింగ్ వాచ్మన్, సామాన్లు దింపుతున్న పనివాళ్లూ, మార్నింగ్ వాక్ నుండి తిరిగి వస్తున్న వాళ్ళూ పరిగెత్తుకు వచ్చారు.

అక్కడ వాళ్ళకి కనపడిన దృశ్యం...

గుండెమీద చెయ్యివేసుకొని అరమోడ్పు కళ్ళతో నిల్చున్న శేషాచలం, ఎదురుగా రెండు చేతులూ జోడించి వినయంగా నిలుచున్న బాబీ, బబ్లూ!

చుట్టూ జరుగుతున్న హడావిడికి శేషా చలం చప్పున కళ్లు ఎత్తి చూసాడు.

"నేను బతికే ఉన్నానా?" భయంభయంగా చుట్టూ ఉన్నవాళ్లను అడిగాడు.

బిల్డింగ్ వాచ్మన్ శేషాచలం ముక్కు దగ్గర వేలు పెట్టీ చూసీ...

"మీరు బతికే ఉన్నారు సార్!.." అన్నాడు ఆనందంగా.

"అమ్మయ్య!" అనుకొంటూ ఎదురుగా చూసేసరికి ఇంకా అలాగే చేతులు జోడించి నిల్చుని ఉన్న బాబీ, బబ్లూ కనిపించారు.


"నువ్వు వాళ్లను ఆశీర్వదించేదాక వాళ్ళు చేతులు దింపరు శేషూ!" అన్నాడు బైరావి.

"మీకు నా ఆశీస్సులు!" అన్నాడు శేషా చలం వాళ్ల తలల మీద చేయి ఉంచి శ్రీకృష్ణ భగవానుడి పోజులో.

అప్పటికి కానీ వాళ్ళు చేతులు దించలేదు.

చుట్టూ మూగిన వాళ్ళు వెళ్ళిపోయారు.

**(సశేషం)**



# ఇండియన్ ఇంక్
## భారతీయ కార్టూనిస్టులు




**ప్రతి నెలా ఇతర భాషలకు చెందిన ఒక భారతీయ కార్టూనిస్టుల పరిచయం**

**నిర్వహణ: నాగిశెట్టి**

ఈ నెల కార్టూనిస్ట్- **శ్రీ వై.ఎస్. నంజుండ స్వామి**




**ఈ** నెల కన్నడ కార్టూనిస్ట్ మరియు క్యారికేచరిస్ట్ **శ్రీ వై.ఎస్. నంజుండ స్వామి** గారి గురించి తెలుసుకుందాం.

వీరు శ్రీ శ్రీకాంతయ్య మరియు శ్రీమతి లక్ష్మీ దేవిలకు నవంబర్ 4, 1964లో జన్మించారు. వీరు కర్నాటకలోని శివమొగ్గకు చెందినవారు. ప్రస్తుతం బెంగళూరులో ఆర్టిస్ట్ గా పనిచేస్తున్నారు.

ఉత్సాహం మరియు ఉల్లాసానికి ప్రసిద్ధి చెందిన ఆయన, చాలా తక్కువ కాలంలోనే ఒక మంచి కార్టూనిస్ట్ మరియు క్యారికేచరిస్ట్ (వ్యంగ్య చిత్రకారుడిగా) ఎదిగారు.

రోజువారీగా కార్టూన్లు మరియు వ్యంగ్య చిత్రాలను సృష్టిస్తూ... ఆయన కార్టూన్లు మరియు వ్యంగ్య చిత్రాలు సామాజిక మాధ్యమాల ద్వారా మరియు దేశంలోని అనేక ప్రముఖ వార్తాపత్రికల ద్వారా ప్రజలకు చేరువవుతూన్నాయి.

స్వామి కార్టూన్లలోని కొత్త శైలిని మొదటగా గుర్తించి, అభినందించింది శ్రీమేగరవల్లి సుబ్రమణ్యంగారు. తరువాత వీరిని 'తరంగ' పత్రికకు చెందిన అనుభవజ్ఞుడైన కళాకారుడు జేమ్స్ వాజ్ గారు మరింత ప్రోత్సహించారు.

వీరు కాకుండా, కర్ణాటకలోని ప్రసిద్ధ మరియు సీనియర్ కార్టూనిస్టులలో కొంత మంది, అంటే గుజ్జర్, నరేంద్ర వంటి వారు కూడా స్వామిపై తమ ప్రభావాన్ని చూపారు.



ఆయన కార్టూన్లను చాలా మంది సీనియర్ కార్టూనిస్టులు అభినందిస్తున్నారు, కన్నడ ప్రజానీకం ఆనందిస్తూ ఉంటారు.

వీరు 'కర్ణాటక కార్టూనిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కన్నడ కార్టూనిస్టుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

వీరి కార్టూన్లు సమాజంలోని అన్నీ వర్గాలని, సమస్యలని స్పృశిస్తూ పలువురి అభిమానాన్ని చూరగొంటున్నాయి.

నంజుండ స్వామి వేసిన ప్రముఖుల క్యారికేచర్లు చూసి వారంతా చాలా అబ్బురపడుతుంటారు.

**ప్రదర్శనలు:**

శివమొగ్గ, చిక్‌మగళూరు, హాసన్, బెంగళూరు మరియు కర్ణాటక రాష్ట్ర వ్యాప్తంగా మరియు భారతదేశం అంతటా కర్ణాటక కార్టూనిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన అనేక కార్టూన్




ప్రదర్శనలలో పాల్గొన్నారు.

నవంబర్ 2019లో బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్టూనిస్ట్స్‌లో సోలో క్యారికేచర్ (ఒకరి వ్యంగ్య చిత్రాల) ప్రదర్శన నిర్వహించారు.

బసవనగుడి, బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వరల్డ్ కల్చర్‌లో ప్రదర్శన నిర్వహించారు.

కర్ణాటక మరియు హిందుస్తానీ సంగీత విద్వాంసుల వ్యంగ్య చిత్రాలపై ప్రత్యేక సోలో ప్రదర్శన ఇచ్చారు.

కన్నడ రచయితల వ్యంగ్య చిత్రాలపై ప్రత్యేక సోలో ప్రదర్శన ఇచ్చారు.

దేశవ్యాప్తంగా మరియు విదేశాలలో అనేక గ్రూప్ కార్టూన్ షోలలో (సమూహ ప్రదర్శనలలో) పాల్గొన్నారు.

**అవార్డులు మరియు గుర్తింపు:**

ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీసతీష్ ఆచార్య 2018లో నిర్వహించిన కార్టూన్ హబ్బా పోటీలో మొదటి బహుమతి పొందారు.

2019లో కుందాపురంలో జరిగిన కార్టూన్ హబ్బాలో ప్రత్యేక అవార్డుతో సన్మానించబడ్డారు.

ఇంటర్నేషనల్ క్యారికేచర్ స్పిరిట్ కాంటెస్ట్ (ఇండియా), ట్రెడిషనల్ క్యారికేచర్ ఆర్ట్ కాంటెస్ట్ మరియు వ్యంగ్య తరంగ క్యారికేచర్ కాంటెస్ట్ వంటి అనేక ఆన్‌లైన్ వ్యంగ్య చిత్రాల పోటీలలో కూడా పాల్గొని గెలు పొందారు.

కార్టూన్ వాచ్ కాంటెస్ట్‌లో అనేక బహుమతులు సాధించారు.

తెలంగాణ కార్టూనిస్ట్స్ అసోసియేషన్ 2020లో నిర్వహించిన అంతర్జాతీయ పి.వి.నరసింహారావు క్యారికేచర్ పోటీలో మూడవ బహుమతి పొందారు.

అంతర్జాతీయ గాంధీ క్యారికేచర్ మరియు కార్టూన్ పోటీలో మూడవ బహుమతి పొందారు.

ప్రతిష్టాత్మకమైన 'మాయా కామత్' అవార్డు గ్రహీత.

ఆయన కార్టూన్లు, వ్యంగ్య చిత్రాలు అనేక దేశాలలో ప్రదర్శించబడ్డాయి.

"శ్రీ శంకర్ పిళ్లైతో కలిసి పనిచేసిన కర్ణాటకకు చెందిన అనుభవజ్ఞుడైన కార్టూనిస్ట్ శ్రీనరేంద్రగారి మార్గదర్శకత్వం మరియు సాన్నిహిత్యం నాకు లభించడం నా అదృష్టం" అని స్వామి పేర్కొన్నారు.

శ్రీనంజుండస్వామి వారి పుట్టిన రోజున నేను పంపిన వారి చిత్రాన్ని వారి ఫేస్బుక్ డిపిగా పెట్టుకొనడం నాకు కొంచెం గర్వంగా అనిపించింది.

ఫేస్‌బుక్: https://www.facebook.com/nanjunda.swamy.9083. మొబైల్ నంబర్: 9741524733






# Reverse Gear
# వెనక్కి వెళ్ళే కథలు

గంగాధర్ వడ్లమన్నాటి- 9908445969

## పేరట్ ఇన్ ద కేజ్...

**"ఇందాకటి నుండీ నాలుక పీకేస్తోందల్లుడూ!" గిరి, నాలుక బయట పెడుతూ అన్నాడు.**

**"టంగ్ పెరాలసిస్ అంటావా!?... తొందరగా పద, దగ్గర్లో ఆసుపత్రికెళదాం, గబుక్కున మాటపడిపోయి, ఏమైనా చెప్పలేకపోతే, సైగలు చేసి చూపించు!..." అన్నాడు కాస్త కంగారుగా.**

**"ఛీ!ఛీ!! అదికాదల్లుడూ... సిగరెట్ తాగి చాలా సేపయ్యింది కదా... నీకూ అలవాటుంది కదా అని అడిగాను. రోడ్డు పక్కన ఏదైనా బడ్డీకొట్టు చూసి దమ్ముకొట్టాలనుంది... ఆపమంటావా?" అడిగాడు.**




"ఆపేయ్! వెంటనే ఆపేయ్!!" గట్టిగా అరిచాడు.

"ఊగిపోకు! కారు ఆగిపోయిందిలే. సిగరెట్ కోసమేగా! ఉండు... నే వెళ్ళి ఇద్దరికీ రెండు ప్యాకెట్లు తెస్తాను.దాచుకుని...దారి పొడుగునా ఒక్కోటి కాల్చుకుందాం!..." అని మధు మేనమామ గిరి కారు డోరు తోసుకు దిగబోయాడు.

"డోరుముయ్యి! నేనాపమన్నది పొగతాగడానికి కాదు. కారు వెనక్కి తిప్పమని చెప్పడానికి. ఇప్పుడే ఈ క్షణమే మనం గోడకి కొట్టిన బంతుల్లా వెనక్కి వెళ్ళిపోదాం!..." అన్నాడు ఆవదం మొహంతో.

"అర్థమైంది, రోడ్డు బాలేదనా! వెనక్కి తిరిగి వెళితే రోడ్డు బానే ఉంటుంది గానీ, తిరగలి రాయిలా పది కిలోమీటర్లు చుట్టూ తిరగాలి. కనుక నెమ్మదిగా ఊగుతూ ఎగిరిపడుతూ ఈ దార్లోనే వెళ్ళిపోదాం!" అని కార్ స్టార్ట్ చేసి గేరు వేసి ముందుకు వెళ్ళేంతలో...

"ఆపేయ్‌రోయ్! రోడ్డే కాదు... నా మనసు కూడా అడ్డుపడుతోంది. అందుకే ముందుకి వద్దు!"

"అదేంట్రా? ఇప్పుడు యూటర్న్ తీసుకుని వెనక్కి వెళ్ళిపోతానంటున్నావ్!... పాతికేళ్ళ తర్వాత, కన్న తల్లిదండ్రులని చూడాలని అమెరికా నుండి అంతర్వేది వరకూ వచ్చావ్. నేను కూడా అ నుండీ అ వరకూ అన్నీ ఏర్పాట్లూ చేసేసాను. నీ తల్లిదండ్రులు కూడా వంద కళ్ళతో ఎదురు చూస్తున్నారు. అలాంటిదిప్పుడు నువ్వు వెళ్ళకపోతే, కాళ్ళల్లో ముళ్ళు గుచ్చుకున్నట్టు బాధపడతారు. దాంతో వాళ్ళ కళ్ళు నీటి కొళాయిలైపోతాయ్. కనుక నీ నిర్ణయం గురించి మళ్ళీ ఆలోచించడం నయమేమోరా!" చెప్పాడు.

"నువ్వేదో అన్నావనీ... నేనేదో ఆవేశంలో ఇలా వచ్చేశాను. కానీ బాగా థింక్ చేసి చూస్తే, ఇది కరెక్ట్ కాదనిపిస్తోంది...అందుకే వెనక్కి వెళ్ళిపోదాం మావయ్యా!" అన్నాడు.

"అంతా నీ ఇష్టమేనా? నీ మనసు బావుంటే ముందుకి వెళ్ళడానికీ... మనసు బాలేకపోతే వెనక్కి వెళ్ళడానికీ ఇదేమన్నా రంగులరాట్నం అనుకున్నావా? ఫీలింగ్స్ ఫ్లేవర్స్ లాంటివి, వాటిని పిసికెయ్యకు. నువ్వు వస్తావని అక్కా బావలకి ఆల్రెడీ చెప్పేశాను...కనుక వాళ్ళు, కాళ్ళకి జోళ్ళేసుకుని, కళ్ళకి అద్దాలు పెట్టుకుని, చేతిలో గుమ్మడికాయ్ పట్టుకుని మరీ వీధిలో ఎదురుచూస్తుంటారు... ఇప్పుడు గానీ నేను ఒక్కడ్నే వెళితే, వాళ్ళు నాతో యిద్దం చేసి... తర్వాత నా తద్దినం చేస్తారు." భయంగా అన్నాడు గిరి.

"నీకు విషం పెట్టినా పాపం లేదు. విషయం వారికి చెప్పొద్దన్నాను కదా! మరెందుకు చెప్పినట్టు? నీలాంటోడే, ఉపాయంతో వెళ్ళి ఊబిలో పడ్డాట్ట. సరే ఎలాగో అఘోరించు... నేను మాత్రం రాను!" అన్నాడు కరాకండిగా.

"అయినా నాకు తెలిసి అడుగుతాను, ఒక్క సారి వచ్చి, ఓ గంట వారితో గడిపి వెళితే... ఏమౌతుంది చెప్పు! పైగా వాళ్ళు నీ కన్నవాళ్ళు

కూడానూ!" అన్నాడు అసహనంగా.

"వాళ్ళు కన్నవాళ్ళా?... ఆర్థికంగా చిత్తయి పోయారని, కొంత మొత్తం కోసం... జొన్న పొత్తంత ఉన్నప్పుడే నన్ను దత్తతకి ఇచ్చేసారు. వచ్చిన మొత్తంతో కొత్త జీవితం మొదలుపెట్టి, నత్తలా బతికేస్తున్నారు. అప్పటి నుండీ నేను ఎలా ఉన్నానని కనీసం ఒక్కసారి రాలేదు. వాళ్ళు రాకపోతే పోనీ, కనీసం అక్కను కూడా పంపలేదు... ఆఖరికి ఇన్నాళ్ళకి నువ్ నా నంబరు పట్టుకుని, నాకు ఫోన్ చేసావ్. నేను కూడా నీ మాట విని, నన్ను దత్తత తీసుకున్న వాళ్ళకి తెలియకుండా, ఇలా వచ్చి వాళ్ళని కలవడం నాకెందుకో రాంగ్ అనిపిస్తోంది... అన్నిటికీ మించి, ఇప్పటివరకూ తల్లిదండ్రులను తలుచుకుంటే, నన్ను దత్తత తీసుకున్న అమ్మ నాన్నల మొహాలే గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు గానీ వీళ్ళ మొహాలు చూస్తే, ఇకపై తల్లిదండ్రులను తలుచుకుంటే... వీళ్ళ మొహాలు గుర్తుకు వచ్చే అవకాశం వుంది. అది నాకిష్టం లేదు!... పైగా వాళ్ళకి లేని పోని ఆశలు కూడా కలగొచ్చు, ఎక్కడి వారు అక్కడుంటేనే అంతా బావుంటుందని నాకనిపిస్తోంది... అందుకే ఇలా వెనక్కి వెళ్ళాలని నిర్ణయం తీసుకున్నాను!" చెప్పాడు.

"అంటే, బ్లడ్ పంచిన పేరెంట్స్ కంటే, బ్రెడ్ పెట్టి పెంచిన పేరెంట్సే నీకు ఎక్కువయ్యారన్న మాట." అని ఓ క్షణం ఆలోచించి...

"నీ అబ్జెక్షన్ అదే అయితే, దీనికి నా దగ్గర ఒక సొల్యూషన్ ఉంది. నువ్వు వాళ్ళని చూడనక్కరలేదు... కానీ వాళ్ళు నిన్ను చూసేలా ఏర్పాటు చేస్తాను. నీకు ఓకేనా?" అన్నాడు గిరి ఉత్సాహంగా.




"అదెలా! నేను వెనక్కి తిరిగి గోడను చూస్తూ నుంచోవాలా?!" అడిగాడు అయోమయంగా.


"కాదు! నువు కారు దిగి కళ్ళకి గంతలు కట్టుకుని నిలబడాలి. అప్పుడు వాళ్ళు నీ దగ్గరకి వచ్చి, బాబూ అని నిన్ను మనసారా చూసి, నిన్ను కావలించుకుని వెనక్కి వెళ్ళిపోతారు. ఆ తర్వాత నువ్వు గంతలు తీసేసి నీ దారిన నువ్వు వెళ్ళిపోవచ్చు... ఎలా ఉంది నా ఐడియా?..." అన్నాడు హుషారుగా కనుబొమ్మలు ఎగరేస్తూ.

"పెరుగన్నంలో పాప్‌కార్న్ నంజుకున్నట్టు చాలా దరిద్రంగా ఉంది... అలా చూడటానికి కూడా వారికి నా దత్తత తల్లిదండ్రుల అనుమతి ఉంటేనే బావుండనిపిస్తోంది. కనుక దీనికి కూడా నేను గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేను." చెప్పాడు

చేసేది లేక... "సరే ఉండు... నా గుండె ఇనుప గుండులా బరువెక్కిపోయింది. ఆ బడ్డీ దగ్గర ఓ దమ్ముకొట్టి, కాస్త తేలికపడి వస్తాను. ఆ తర్వాత వెనక్కి వెళ్ళిపోదాం!..." అన్నాడు నీరసంగా.

తర్వాత, మధుని దత్తత తీసుకున్న శేఖరానికి ఫోన్ చేసి...

"మీరన్నదే నిజం అయింది! కన్న తల్లిదండ్రులూ అదీ ఇదీ అని సెంటిమెంట్ పూసి నాలుగు మాటలు చెప్తే, కన్న వాళ్ళ దగ్గరకి పరిగెత్తుకుంటూ వస్తాడనుకున్నాను... కానీ వాడు నాతో వచ్చినట్టే వచ్చి వెనక్కి వెళ్ళిపోదాం అన్నాడు. మన పందెంలో మీరే గెలిచారు. పెంచిన ప్రేమ కూడా గొప్పదే!" చెప్పి ఫోన్ పెట్టేసాడు గిరి.



# పాతకాలం మొగుడు

యర్రాబత్తిన మునీంద్ర(చైత్రశ్రీ), 8331844527

**రంగారావుకి కొత్తగా పెళ్ళయింది. రంగారావు భార్య రేవతి కొత్త వింతలను అనుభవించాలనే ఆశలు మెండుగా ఉన్నాయి.**

**రంగారావు మాత్రం మెత్తని ప్రసాదం.**

**ఏమీ తెలియనట్లే ఉంటాడు. కానీ పిల్లికి కూడా బిచ్చం పెట్టడు. ఒక్కమాటలో చెప్పాలంటే లోభి.**

పైకి మాత్రం మామూలు మని షిలా నటిస్తుంటాడు. ఆ విషయం రేవతికి తెలియక భర్త గొప్పవాడనే అనుకుంటూ ఉంటుంది. ఇప్పుడిప్పుడే రంగారావు పిసినారి చేష్టలు బయట పడుతుండడంతో... భర్త గురించి తెలుసుకుంటూ ఉంది.

పక్కింటి సురేంద్ర ఫ్రిజ్ కొన్నాడు. అది లేటెస్ట్ ఫ్యాషన్ మరియు ఎక్కువ ధర కావడంతో అందరూ వచ్చి చూసి పోతున్నారు.

రేవతి కూడా ఫ్రిజ్ కొనాలని ఆశపడింది.

రంగారావుని పిలిచి– "ఏవండీ! మనం కూడా ఫ్రిజ్ కొందామండి." అని గారాలు పోవడంతో రంగారావు–

"పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు చేయకే...ఆ సూరిగాడి భార్య జంబాలకి మనం తూగలేం." అన్నాడు.

"వాళ్ళకంటే ఎక్కువ సంపాదిస్తున్నాం. ఆస్తి పరులం... అయినా మీరు ఏ వస్తువూ కొనరు. అంతా నా ఖర్మ!..." అంటూ రేవతి నిట్టూర్చడంతో రంగారావు...

"సూరిగాడి అప్పుల కుప్పల సంగతి మీకు తెలియదే...లేని దానికి ఆరాటపడి డాబులకి పోయి అప్పులు చేస్తే ఎప్పుడో ఒకప్పుడు బండి బోల్తా పడాల్సిందే." అని రేవతి ఆశలపై నీళ్ళు చల్లాడు.

"సూరెన్న లేకపోయినా... అప్పులు చేసి సుమతి ఆశలు తీర్చి సంతోష పెడుతున్నాడు. మనకన్నీ ఉండి కూడా మీరేమీ తీసుకురారు. అవకాశమున్నప్పుడే అనుభవించాలండీ..." అంటూ రేవతి హితవు పలికింది.

రంగారావు "బిడ్డల భవిష్యత్ కోసం నేను దాచిపెడుతుంటే నీకేమీ అర్థం కాదు...సరే బజారుకెళ్ళి ఫ్రిజ్ తీసుకొస్తానంటూ'' వెళ్ళిపోయాడు.

రేవతి సురేంద్ర వాళ్ళింటికి వెళ్ళి ఫ్రిజ్‌ను చూసి ఇలాంటి దాన్ని తెస్తాడో లేదో అనుకుంటూ ఇంటికెళ్ళి మంచంపై కూర్చుని ఫ్రిజ్ ఎలా ఉండాలి...ఫ్రిజ్ తెచ్చాక ఎలా వాడాలో కలలు కంటూ ఉంది.

రంగారావు రానే వచ్చాడు.

రేవతి– "ఏదండీ ఫ్రిజ్?" అంది ఆతృతగా.

వెనకాల వస్తూ ఉంది అన్నాడు.

రేవతి ఓ గంట సేపు ఎదురు చూశాక ఒక రిక్షా వచ్చి ఆగింది.

ఎక్కడండీ ఫ్రిజ్ అంది.

రంగారావు నిమ్మళంగా రిక్షాలో ఉన్న పెద్ద మట్టి కుండను తీసుకొని ఇంట్లోకెళ్ళాడు. రేవతికి కోపం చిర్రెత్తుకొచ్చింది. ఆ కుండని కాలితో ఎగిసి ఒక్కతన్ను తన్నడంతో ముక్కలు ముక్కలయింది.

రంగారావు నవ్వుకుంటూ రిక్షా దగ్గరికెళ్ళి

"నేను చెప్పానా?...రెండు కుండలు కావాలని. నువ్వు రెండెందుకు అని అడిగావ్‌గా"అని రిక్షా వాడితో మాట్లాడుతూ మరో కుండని తెచ్చి ఇంట్లో పెట్టాడు.

రిక్షావాడు రెండు ఇసుక బస్తాలు తెచ్చి పెట్టాడు. రేవతి నిరుత్సాహంతో ఓ మూల కూలబడిపోయింది.

రంగారావు వచ్చి "ఫ్రిజ్ కంటే కుండే మేలు. చల్లని నీరు తాగితే మన ఆరోగ్యం బాగుంటుంది." అన్నాడు.

రేవతి ఉద్రేకంతో లేచి–"అవునా..మాకు తెలియదులే...కుండలో నీళ్ళు చల్లగుంటాయని. నీళ్ళ సంగతి సరే. ఫ్రిజ్ కూరగాయలు పాడవకుండా చేస్తుంది. మరి మీ కుండ చేస్తుందా"అని గద్దించింది.

రంగారావు–"అంటే...ఫ్రిజ్‌లో కూరగాయలు కూడా పెడతారా...నేను ఒట్టి నీళ్ళే అనుకున్నాలే..."అన్నాడు.

రేవతి–"ఇంకా ఏ కాలంలో ఉన్నావయ్యా స్వామీ! లేనోడే కార్లలో షికారు చేస్తుంటే... ఉన్నోడివి ఇంకా మట్టి పిసుక్కుంటున్నావ్. నిన్ను చేసుకోవడం నా ఖర్మ!..."అంటూ ఉండగా...రంగారావుకి చీమ కుట్టినట్టు కూడా



లేకపోగా కూరగాయల కోసం జనతా ఫ్రిజ్ తయారు చేయనా...మనం చిన్నప్పుడు పుస్త కాలలో చదువుకున్నామే అది"అన్నాడు.

రేవతికి రంగారావుని చూసి ఏం చేయాలో అర్థం కాక,తల గోడకేసి బాదుకుంటుంటే... రంగారావు పరిగెత్తుకుంటూ వచ్చి–"ఏమేవ్! గట్టిగా కొట్టుకోకే గోడ పగిలిపోతుందేమో!" అన్నాడు.

రేవతి– "నీ పీనాసి మొహంలో కాకి రెట్టెయ్యా!... నీ పింజారీ ఆలోచనల్లో పేడ గొట్ట" అంటూ తిడుతుంటే...

"నీ పొగడ్తలు ఆపవే!...భార్యా శిరోమణీ!" అంటూ ముసిముసిగా నవ్వుకుంటూ జనతా ఫ్రిజ్ తయారు చేసుకుంటున్నాడు.

రేవతి మనసులో "ఈ పాతకాలం మొగుడ్ని నాకు తగలగట్టారు... ఈ కాలానికి తీసుకురావాలంటే నా తరం కాదేమో! బలవంతం చేసి అయినా ఇతన్ని మార్చాలి" అనుకుంటూ రంగారావు పక్కన కూర్చుని– "ఏవండీ...ఏది అవసరమో అది తప్పకుండా కొనాలి. తప్పు కాదండి. అనవసరమైనదేం కొన మనడం లేదు కదా!" అంటుంటే...

రంగారావు విసుక్కున్నాడు.

"ఇప్పుడేంటి ఫ్రిజ్ కొంటావా?... కొనవా?" అంటూ రేవతి రంగారావు చేతులు పట్టుకుంది.

రంగారావు– "ఫ్రిజ్ ఊరికే ఇస్తారా చెప్పు? తెస్తానంటూ ఒక్కసారిగా చేతులు విదిలించ డంతో రంగారావు చేతులోని డబ్బా తన తలకే తగిలి రక్తం ధారగా కారిపోతుంది.


కోపంగా ఉన్న రేవతి రక్తం చూసే సరికి పరుగున వెళ్ళి పసుపు పట్టుకొచ్చింది.

రంగారావు– "ఓసేయ్! పిచ్చి మొహమా... పసుపుని వేస్ట్ చేస్తావ్! పాత గుడ్డ తీసుకో సరిపోతుంది." అంటూ గుడ్డను దెబ్బకి కట్టు కట్టుకున్నాడు.

ఇటువంటి పీనాసి వాడిని చేసుకున్నానా, నా బతుకు ఈ జన్మకింతేనా అని ఆలోచిస్తూ రేవతి స్పృహ కోల్పోయింది.

రంగారావు నీళ్ళు చల్లి లేపుతూనే ఉన్నాడు.

రేవతికి స్పృహ రావట్లేదు. అయినా ఆస్పత్రికి తీసుకెళ్దామనే ఆలోచనే లేదు. ఏంచేద్దాం కొందరంతే! మారరు! మార్చలేం!! వాళ్ళని కాలమే మార్చాలి.



# నెల నెలా నవ్వుల వెన్నెల





**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం మీద** హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- నస్మరంతిగాడు!


నిర్వహణ: **లాల్**

























అదో! అకడ గొడుగు పట్టినవాడు కవిగారి దాసుడే! నస్మరంతి గాడని అనుకుంటే పొరబాటు. కవి కలతడే ఘోస్ట్ రైటర్! నిత్యస్మరణీయుడు
Sridhar



ఎవయ్యోయ్! ఈయనకి అదేదో పెద్ద అవార్డు కావాలట.. ఇస్తానని మాటిచ్చాను..
ఆ సంగతేంటో చూడు..
'అవార్డు 'కమిటీ' జ్యూరీ 'సభ్యులు



అందరూ నస్మరంతి గాడన్నా నాకు స్మరణీయుడం తప్పదు మరి నాకు ఎంతైనా నా భర్త!
DANA


...కు ఈ 'హెయిర్ స్టైల్' కావాలా....? 'గుండు' కొట్టమని డైరెక్ట్ గా చెప్పొచ్చు కదా సార్....


చుట్టుప్రక్క వాళ్ళందరూ బాబాయ్ గారు వంటుల్లుండా... అంటున్నారే! సిగ్గుతో చస్తా నాకో గుర్తింపు లేక ఈ ఇంట్లో ఓ వంటవాణ్ని చేశావు కదే....!!


వాడొట్టి 'నస్మరంతి' గాడు. వచ్చినప్పుడు ఆ ఫారిన్ చాక్లెట్లు నీ మొహాన కొట్టి పోతాడు. నువ్వేమో శ్రమపడి పిండి వంటలు చేస్తావు ఇదేం బాలేదు సుశీ!


పేరుకే ఇల్లరికపు అల్లుడు గానీ, ఇంటి బాధ్యత అంతా నాకే అప్పగించారు నాన్నగారూ!!
ప్రద రాజ


మిద్దె మీది నుంచి పడితేనే...కాళ్ళు విరగవా... నువ్వొత్తి నస్మరంతి గాడిలా ఉన్నావ్...!!
వార్డు
Ramprasad

# నైటీలు-డైటీలు

లక్ష్మి మదన్, 7989916640

**"అక్షరా! మనం రేపు ఉదయం నిజామాబాద్ వెళుతున్నాం. గుర్తుందా! అన్ని సర్దుకో ! వెళ్ళాక ఇది లేదు,అది లేదు అంటావు. తొందరగా పడుకో! ఆ మొబైల్ పక్కన పడేసి..." అన్నాడు అవినాష్.**

**"సరే...గుర్తుంది నాకు! అన్ని సర్దుకున్నాను.నీ బట్టలు ఇస్తే సూట్ కేసులో పెడతా!" అన్నది అక్షర.**

"నాబట్టలు నేను వేరే బ్యాగ్‌లో పెట్టుకుంటా! నువ్వు ఆ హడావిడి లో ఎక్కడో ఉంటావు. అందులో మీ ఆడవాళ్ళ డ్రెస్సింగ్ రూమ్ బిజీ." అన్నాడు అవినాష్.

నిజామాబాద్‌లో అవినాష్ మేనకోడలు పెళ్ళి. కనీసం ఒక వారం రోజులైనా ఉండాలి. అందుకే ముందుగా ప్రయాణం అయ్యారు.

రెండేళ్లక్రితం పెళ్లి జరిగింది అక్షర అవినాష్ లకు. ఏవో చిన్న చిన్న గొడవలు తప్ప ఇద్దరిదీ అన్యోన్య దాంపత్యమే.

అక్షరకు ఎక్కువగా చీరలు కట్టుకోవడం ఇష్టం ఉండదు.

అభిలాష్ ఆమె స్వేచ్ఛను ఎప్పుడూ కాదనడు. కానీ బంధువుల ఇళ్ళకి వెళ్ళినప్పుడు ఫంక్షన్ వెళ్ళినప్పుడు మాత్రం చీరలు కట్టుకోమని అంటాడు. మామూలప్పుడు ఎలా వేసుకున్నా అభ్యంతరం చెప్పడు.

సూట్ కేస్ తెరిచి చూసిన అవినాష్‌కి చీరలు తక్కువగా, డ్రెస్సులు ఎక్కువగా కనిపించాయి.


"అక్షర ప్లీజ్! మనం వెళ్ళేది అక్క వాళ్ళ ఇంటికి... వీలైనంత వరకు అక్కడ చీరలే కట్టుకో. నువ్వు ఫ్రెండ్స్ ఫంక్షన్లకి వెళ్ళినప్పుడు ఏం కట్టుకున్నా, నేను అభ్యంతరం చెప్పను" అన్నాడు.

కాసేపు సంఘర్షణ తర్వాత ఇద్దరు పడుకున్నారు. ఉదయం ఇద్దరూ నిజామాబాద్‌కు బయలుదేరారు.

ఒక కాటన్ నైటీ వేసుకుంది అక్షర. అవినాష్ ఓ మాదిరిగా చూసాడు. కానీ ఏమీ అనలేదు.

అవినాష్ అక్క వాళ్ళ ఇల్లు చేరుకున్నారు.

పెళ్లి పనులతో ఇల్లంతా సందడిగా ఉంది.




ఇల్లంతా అలంకరించి చాలా అందంగా కనబడుతుంది. లోపలికి వెళ్ళిన ఈ జంటకి అక్కడ ఎవరు చూసినా కూడా కాటన్ నైటీలు వేసుకొని కల్పించారు.

అవినాష్ అక్క దేవిక కనిపించింది.

ఆమె కూడా చక్కని నైటీ వేసుకుని ఉంది.

అక్షర అవినాష్ వైపు చూసావా? అన్నట్టు చూసి నవ్వింది.

ఆరోజు స్నాతకం. ఇటు పనులు అవుతున్నాయి... అటు కార్యక్రమం జరుగుతుంది.

అక్షర వయసు ఉన్న వాళ్ళందరూ అక్కడ ఒక చోట కూర్చున్నారు... ఇంచుమించు అందరూ నైటీలే వేసుకున్నారు. కాకపోతే వాటి డిజైన్స్ వేరుగా ఉన్నాయి. ఈ మధ్య నైటీలను కూడా ఫ్రాక్స్ మాదిరిగా అందంగా అమ్ముతున్నారు కదా! అలా ఉన్నాయి.

"ఏంటే అక్షర! ఏమి మాట్లాడటం లేదు!" అన్నది నీరజ.

"ఏం లేదు అక్క! అన్ని చీరలే కట్టుకోవాలని అవినాష్ నాకు రూల్ పెట్టాడు. కానీ ఇక్కడికి వస్తే అందరూ ఇలా నైటీలు వేసుకున్నారు!" అన్నది ఆశ్చర్యంగా.

"ఈ ఎండాకాలం ఉక్క పోస్తుంటే ఆ చీరలు ఎవరు కట్టుకుంటారే బాబు... అన్ని నగలు వేసుకొని రోజంతా ఉండాలంటే, ఎంత కష్టం! వాళ్ళని వేసుకోమంటే గాని తెలియదు వాళ్ళకి కష్టం!" అన్నది ఆ అమ్మాయి.

"నేను గ్రూపులో థీమ్ చూసి అవినాష్‌కి తెలియకుండా అన్ని కుట్టించుకున్నాను... బయలుదేరే ముందు హడావుడిగా సర్దుకున్నాను." అని చెప్పింది అక్షర.

మరొక అమ్మాయి అడిగింది...

"ఎదురు కోళ్లకు ఏం నైటీలు వేసుకుంటున్నారు? అయినా దీన్ని నైటి అనొద్దు ఇప్పుడు. మనం డైటీ అందామా?" అని నవ్వింది.

"అందరం యెల్లో కలర్ వేసుకుందాము అనుకున్నాం కదా!... థీమ్లో కూడా పెట్టారు." అన్నది అక్కడే కూర్చున్న మరొక సుందరి.

"నేను నైటీలన్నీ అదే డైటీలను అవినాష్‌కి తెలియకుండా కుట్టించాను కదా! ఎల్లో డైటీ నాకు మిస్ అయింది... దాని బదులు వైట్ తెచ్చుకున్నాను!" అన్నది అక్షర.

" కలర్స్ చల్లుతారు. బట్టలు పాడైపోతాయి వైట్ వేసుకుంటే ఎలా?..." అన్నది రేణు.

"నా దగ్గర ఎక్స్ట్రా నైటీ ఉంది. కాకపోతే రెడ్ కలరు వేసుకుంటావా?" అని అడిగింది అవినాష్ పెద్ద మేనకోడలు.

"సరే అక్క వేసుకుంటాను!" అన్నది.

స్నాతకం అయిపోయాక, అందరి భోజ నాలు అయ్యాయి. అందరూ బ్యూటీషియన్‌తో గోరింటాకు పెట్టించుకున్నారు.

సాయంత్రం ఎదురు కోళ్ల టైంలో అందరూ పసుపుపచ్చ నైటీలు వేసుకొని తయారయ్యారు. కాకపోతే రకరకాలుగా కుట్టించుకున్నారు.

పొడుగు చేతులు, పొట్టి చేతులు, బుగ్గ చేతులు స్లీవ్‌లెస్ ఇలా రకరకాలుగా ఉన్నాయి. లెంత్ కూడా కొందరిది మోకాళ్ల వరకు ఉంటే మరికొందరిదీ పాదాల వరకు ఉన్నాయి.

ఎంత ఎసి హాలు ఉన్నా, ఎండాకాలం వేడి భరించడం కష్టమే. ఆడవాళ్లకు మాత్రం మహా ఆనందంగా ఉంది.

"అబ్బా! ఎంత సుఖంగా ఉన్నాయి ఈ నైటీలు." అని అనుకుంటూ మురిసిపో తున్నారు.

పెళ్లికి అందరూ పింక్ కలర్ కట్టుకోవా లని అనుకున్నారు. ఈమధ్య డ్రెస్‌కోడ్ ముందుగానే ఇస్తున్నారు కదా!

అక్షర, ఎర్ర కంచి పట్టు నైటీకి కుందన్ అతికించుకొని కొత్తగా తయారు చేయించుకుంది.

అది ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

బెనారస్, ధర్మవరం, ఉప్పాడ ఇలా రక రకాల పట్టు చీరలతో అన్ని నైటీలు కుట్టించు కున్నారు. అదే నైటీలు వాటిని గౌన్ అని కూడా పిలుచుకుంటారు కదా!

పెళ్లి పందిట్లోకి పెళ్లికూతురుని గంపలో తీసుకొని వచ్చారు.

పూసలతో అలంకరించిన కొబ్బరి బోండం చేతిలో పట్టుకొని కూర్చుంది.

పోనీటైల్ వేసుకుంది.

ఒక చిన్న గులాబీ తలలో పెట్టుకుంది.

స్టిక్కర్‌తో చిన్న పెళ్లి బొట్టు పెట్టుకుంది.

గంపలో నుండి కిందకు దిగుతుంటే చూసి ఆశ్చర్య పోవడం అక్షర వంతయింది.

మంచి బనారస్ నైటీ వేసుకుంది. అదేనండి నైటీ... పూసలు, ముత్యాలతో ఎంబ్రాయిడరీ చేసి ఉంది... అలా పెళ్లి పందిట్లోకి వెళ్లి కూర్చుంది పెళ్లికూతురు.

పెళ్లి కొడుకు తెల్లటి కుర్తా పైజామాలో ఉన్నాడు. ఇటు పెళ్లి కొడుకు తల్లి, పెళ్లికూతురు తల్లి ఇద్దరు ఎరుపు పింక్ నైటీ ధరించారు.

అలా పెళ్లి జరిగిన తర్వాత సాయంత్రం, అందరూ మామూలు నైటీలు వేసుకున్నారు.

తెల్లవారి సత్యనారాయణ వ్రతానికి మరొక పట్టు నైటీ, రిసెప్షన్‌కి తెల్ల నైటీకి దారంతో ఎంబ్రాయిడరీ చేసినవి వేసుకున్నారు.




అసలు ఎండాకాలం వేడి అని ఎవరికి తెలి యనే లేదు. సౌకర్యంగా అందరూ హాయిగా తిరుగుతున్నారు. ఎప్పుడెప్పుడు పట్టు చీరలు మార్చుకుందామా! అనే బెంగ లేదు. మెడలో ఓ చిన్న గొలుసు, చిన్న పోనీ టైల్, తలలో ఒక చిన్న పువ్వు.

అంతే! అందరూ అలాగే ఉన్నారు.

"స్వప్న! నా నైటీ బాగుందా? ఒకసారి వెన కాల జిప్ పెట్టవా! ఇదిగో దీనికోసం వైట్ శాండిల్స్ కూడా కొనుక్కున్నాను... త్వరగా పెట్టు. అక్కడ వదిన గారు నన్ను పిలుస్తున్నారు తొందరగా మనం స్టేజీ మీదకి వెళ్ళాలి" అంటూ ఏదేదో మాట్లాడ సాగింది అక్షర.

"అక్షరా! ఏంటి కలవరిస్తున్నావ్? నైటీలు ఏంటి తయారు కావడం ఏంటి?" అంటూ అక్షరను తట్టి లేపాడు.

కళ్ళు తెరిచి అటు ఇటు చూసి...

"అదేంటి పెళ్లి జరగలేదా? మనము ఇంకా ఇక్కడే ఉన్నామా?"అన్నది అయోమయంగా.

"నీ ఫేసు!... ఇంకా మనం బయలుదేరనే లేదు. ఐదు కావస్తుంది లేచి రెడీ అవ్వు!" అన్నాడు అవినాష్ లేచి స్నానానికి వెళుతూ!

"ఇదంతా కలా! అబ్బా ఈ నైటీల కాన్సెప్ట్ మాత్రం చాలా బాగుంది. పెళ్లిళ్లు అన్ని ఎండా కాలంలో అవుతాయి. ఆ పట్టు చీరలు కట్టు కొని తిరగాలంటే ఉక్కపోస్తూ, మహా చిరాకు తెప్పిస్తాయి. ఈ మగవాళ్ళకి ఏం తెలుస్తాయి! పెళ్ళాం పట్టు చీర కట్టుకోవాలి, నగలు వేసుకో వాలి అనేది ఒక్కటే వాళ్ళకి తెలుసు!" అని అనుకుంటూ మంచం మీద నుండి లేచింది.

విషయం అంతా విన్న అవినాష్..

"ఆహా! ఇలా కూడా నిపిస్తుందా?" అన్నాడు నవ్వుతూ!

# పదానందం-27



కూర్పు: పోపూరి విశ్వనాథ్, 9133197111

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | ■ | 3 | | 4 |
| | ■ | ■ | 5 | | | ■ | |
| 6 | 7 | | | ■ | 8 | | |
| ■ | | ■ | 9 | 10 | | ■ | ■ |
| ■ | 11 | | ■ | | ■ | 12 | |
| 13 | | ■ | 14 | | | | ■ |
| | ■ | 15 | ■ | | ■ | 16 | |
| 17 | | | ■ | 18 | | | ■ |

**ఆధారాలు:**

**అడ్డం:**

1. పెంకెతనం, మకురుతనం (4)
3. తిరగబడ్డ తండ్రిసోదరి (3)
5. పెళ్ళికొడుకు తడబడ్డాడు (3)
6. అటునుంచి పరాభవం (4)
8. మాటలుపలికే పక్షి (3)
9. అనుకున్నట్లు, యధావిధి (3)
11. అసహ్యం (2)
12. ...... లేనివాడు అధికసంపన్నుడు అని సామెత (2)
13. అల్లరి (2)
14. సాక్ష్యాధారాలతో చూపించడం (4)
16. అతి ఆసక్తి, ఆరాటం (2)
17) వృధా (3)
18. విడత (3)

**నిలువు**

1. అధికారం చలాయించడం (3)
2. కావలసినది సరిగాలేదు (4)
3. చిరిగిన బొమ్మ, చిత్రం (4)
4. రంభ,ఊర్వశి తోడు... (3)
7. అబద్ధపురోగం, వ్యంగ్యంగా తిట్టడాన్ని ఇలా అంటారు (4)
10. అప్రమత్తం (5)
12. నమ్రత, వినయం (4)
13. వృధాఖర్చును ఈనూనెతో పోలుస్తారు (3)
15. దొంగజపాన్ని ఈపక్షితో పోలుస్తారు (2)

సమాధానం వచ్చే సంచికలో!



ఇంటిల్లిపాదిని అలరిస్తున్న
ఏకైక తెలుగు హాస్యమాస పత్రిక

హాస్యానందం


చందాదారులుగా చేరండి!
నవ్వే లక్షణం మీ సొంతం చేసుకోండి!!




Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P



డా॥ కె.వి.రమణాచారి గారు
టి.టి.డి. ఈవో గా పని చేసిన
కాలంలో ఆయనకు ఎదురయిన
పరీక్షలు... విజయాలు...
అన్నీ అద్భుతాలే!
ఆ అద్భుతాల సమాహారం




ప్రతులకు సంప్రదించండి-
సాహితీ ప్రచురణలు, 33-22-2, చంద్ర బిల్డింగ్స్,
సి.ఆర్. రోడ్డు, చుట్టగుంట, విజయవాడ-520 004
ఫోన్: 0866 2436643

వెల: 150 రూపాయలు

Hasyanandam December-2025 RNI No. APTEL 08387/01/1/2003-TC

# బాపురమణ అకాడమీ

ఆత్రేయపురం-హైదరాబాద్

# ఆహ్వానము

## బాపురమణ పురస్కార ప్రదానోత్సవం-2025

**తేదీ:**

**డిశంబర్,15, సోమవారం సా॥ 6 గంటలకు**

**వేదిక:**

**సురవరం ప్రతాపరెడ్డి (పొట్టిశ్రీరాములు) తెలుగు యూనివర్శిటీ, నాంపల్లి, హైదరాబాద్**




ప్రముఖ కార్టూనిస్టు శ్రీ సుభాని గారికి




ప్రముఖ కవి శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు గారికి



ప్రముఖ నటులు శ్రీ మాగంటి మురళీ మోహన్ గారికి

# అక్షజ్ఞ పబ్లికేషన్స్

AKSHAGNA PUBLICATIONS

## దశాబ్ది ఉత్సవం

**తేదీ:**

**డిశంబర్,27, శనివారం సా॥ 5 గంటలకు**

అక్షజ్ఞ పబ్లికేషన్స్ 2015లో ప్రారంభించి, ఇప్పటి వరకు సుమారు 100 పుస్తకాలు ప్రచురించిన శుభ సందర్భంగా...

డిసెంబర్ 27 న దశాబ్ది ఉత్సవం జరుపుకుంటున్నారు. అక్షజ్ఞ పబ్లికేషన్స్ పుస్తకాల ప్రచురణతో పాటు, ప్రతి ఉగాదికి షణ్మాతృ(మహిళలకు) పురస్కారం జరుపుతుంది. కార్టూన్ ఎగ్జిబిషన్లు, ముఖ్యంగా రెండుసార్లు బాపు బొమ్మల కొలువు, ఇలా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి, అందరి మన్ననలు పొందింది.

మరెన్నో కార్యక్రమాలు హాస్యానందం మాస పత్రికతోనూ, బాపు రమణ అకాడమీతో కలిసి నిర్వహించింది.

దశాబ్ది ఉత్సవం సందర్భంగా ప్రముఖ రచయితల పుస్తకాలు ఆవిష్కరణతో పాటు... ఒక విశిష్టమైన కార్యక్రమం చేయాలని ఆలోచనతో ...

**కళారంగానికి విశేషమైన కృషి చేస్తున్న వారిని సత్కరించనున్నారు.**

ఈ దశాబ్ది ఉత్సవాన్ని సర్వత్రా ఫౌండేషన్, హాస్యానందం, బాపు రమణ అకాడమీ వారి సౌజన్యంతో నిర్వర్తిస్తుంది.

వేడుకల పూర్తి వివరాలు అక్షజ్ఞ వెబ్‌సైట్ - **akshagna.com** లో అందుబాటులో ఉంటాయి